


# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 178, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 బుధవారం - 18 - సెప్టెంబర్ - 2024 , వెల రూ.2/-

## మహమ్మారి క్యాన్సర్‌కు ఎట్టకేలకు మందు కనుగొన్నారు!

వ్యాక్సిన్ క్యాన్సర్ అధ్యయనం మరియు పరిశోధనలో కొత్త మైలురాయిని సృష్టించింది

ప్రస్తుతం కనుగొన్న వ్యాక్సిన్ పేరు యంఆర్‌యన్ఎ-4359

క్యాన్సర్ కణితులు పెరుగుతున్న 8 మంది రోగులపై పరీక్షించారు



2

## మందుబాబులకు గుడ్ న్యూస్..

## అక్టోబర్ 1 నుంచే కొత్త మద్యం విధానం అమలు

కొత్త మద్యం పాలసీని కేబినెట్ ఎదుట ప్రవేశ పెట్టబోతున్నట్లు ప్రకటించారు

తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తాం' అని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది

పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై మంత్రివర్గ ఉప సంఘానికి సీఎం పలు సూచనలు



2

## ఈనెల 18న 'యన్‌పిఎస్ వాత్సల్య' స్కీమ్ ప్రారంభం..

కేంద్రం పిల్లలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రకటించింది

ఆడపిల్లలు పుట్టారని బాధపడే తల్లిదండ్రులకు మహాలక్ష్మి పుట్టిందనుకునేలా చేస్తుంది ఈ స్కీమ్

టైర్-1 ప్రాథమిక పింఛను అకౌంట్, ఇందులో చేరినపుడు విత్ డ్రాలపై పరిమితులు ఉంటాయి



2

ఢిల్లీ : ఏ తల్లిదండ్రులైన తమ పిల్లల భవిష్యత్ బాగుం డాలని కోరుకుంటారు. పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని భావిస్తుంటారు. అందుకోసం తల్లిదండ్రులు కష్టపడుతూ పిల్లల భవిష్యత్తుకు మిగతా..2లో

# నేను ఫామ్ హౌస్ సీఎంను కాను: రేవంత్ రెడ్డి

ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం

కేసీఆర్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్న రేవంత్ రెడ్డి

ప్రతి ఏటా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించాం

తాను పనిచేసే సీఎంనని వ్యాఖ్య

హైదరాబాద్ : రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ఘనత తెలంగాణ ప్రజలదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానమని చెప్పారు. విలీనం, విమోచనం అంటూ స్వప్ర యోజనాల కోసం యత్నించడం సరికాదని అన్నారు. నియంత నుంచి తెలంగా ణకు విముక్తి కలిగిస్తామని ఆనాడు భరోసా ఇచ్చామని... పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం తరపున పబ్లిక్ గార్డెన్స్ లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లా డుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పాలన పారదర్శకంగా ఉండాలని కోరుకుంటున్నామని సీఎం తెలిపారు.



2లో



## మోదీకి చంద్రబాబు, రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

2లో

మంగళవారం ప్రధాని మోదీ పుట్టినరోజు

మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతూనే ఉంటుందన్న చంద్రబాబు

దేశాన్ని పురోగతి దిశగా నడిపించే మనోబలాన్ని మోదీకి భగవంతుడు ఇవ్వాలన్న రేవంత్

ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు తెలుగు రాష్ట్రాల మిగతా..2లో

# సీఎం రాష్ట్రానికి మేలు చేస్తున్నాడా.. కీడు చేస్తున్నాడా..?



- మెదక్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో
- ప్రజా పాలన లో రాష్ట్రం అప్పుల పాలైందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం
- బాధ్యతాయుత, రాజ్యాంగ పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పని చేయాలి
- దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందంటూ ప్రచారం చేయడం సీఎంగా తగునా, ఇది పాపం కదా అని నిలదీశారు

హైదరాబాద్ : రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దివాళా తీసేలా మిగతా..2లో

## పేదలకు గుడ్ న్యూస్..

## డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన




2లో

దళితబంధు రెండో విడత లబ్ధిదారులు 847 కుటుంబాలకు

ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించింది

రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని భట్టి

హైదరాబాద్ : ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల్లో భా గంగా భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఈ ఏడాది నేరు గా వారి ఖాతాల్లో 12 వేల రూపాయలు మిగతా..2లో

# ఇటు చంద్రబాబు - అటు మోడీ...


# వీరి రికార్డులు అన్‌స్టాపబుల్....!

- మోడీకి మాత్రం విధిలేని పరిస్థితిలో బీజేపీ నుంచి ప్రధాని ఆఫర్ వచ్చింది
- ఏపీలో టీడీపీ వస్తుందో రాదో అని అనుకున్న సమయంలోచంద్రబాబు విశ్వరూపం ప్రదర్శించారు
- 1995-96 మధ్య ఒక అనూహ్యమైన పరిస్థితిలో ముఖ్యమంత్రి అయ్యారు

## ఇద్దరూ విజనరీ లీడర్లే



అమరావతి :ఇద్దరిదీ దాదాపు ఒకే వయసు. కాకపోతే కొన్ని నెలలు తేడా..! ఇద్దరూ రాజకీయంగా అనేక మెట్లు ఎక్కిన వారే. అనేక ఇబ్బందులు ఎదిరించిన వారే. అంతేకాదు.. ఇద్దరూ సమస్యలను సవాళ్లుగా తీసుకుని ముందుకు సాగిన వారే. వారే.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ. వీరిద్దరూ అనితర సాధ్యులు ! దేశ రాజకీయ చిత్ర పటంలో ఇద్దరు మిగతా..2లో



2

## వరుస రైలు ప్రమాదాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- రైలు ప్రమాదాల వెనుక కుట్రలు దాగి ఉంటే వెలికి తీస్తామని వ్యాఖ్య
- ఎలాంటి కుట్రలు అయినా ఎక్కువ రోజులు దాగి ఉండవన్న అమిత్ షా
- ప్రమాదాల మూల కారణాలపై దర్యాప్తు చేస్తామన్న అమిత్ షా

ఢిల్లీ : వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ రాజకీయాల్లో అరుదైన ఘటన..

# ఒకే వేదికను పంచుకోనున్న రేవంత్, కేటీఆర్!

అలాంటి అరుదైన సంఘటనను ఈ నెల 21న హైదరాబాద్‌లో చూడబోతున్నాం

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు కేటీఆర్‌కూ ఆహ్వానం పంపించారు



2లో

హైదరాబాద్ : రాజకీయాల్లో ఒక్కోసారి వింత సంఘటనలు చోటుచేసుకుంటుంటాయి. ఎవరెవరు ఎప్పుడు ఏ వేదికను పంచుకోవాల్సి వస్తుందో కూడా ఊహించలేం. అలాంటి అరుదైన సంఘటనను ఈ నెల 21న హైదరాబాద్‌లో చూడబోతున్నాం.

## అది చంద్రబాబుకే సాధ్యమయింది : రామ్మోహన్ నాయుడు



10 రోజుల్లోనే విజయవాడలో సాధారణ పరిస్థితి తీసుకొచ్చారన్న రామ్మోహన్ నాయుడు

చంద్రబాబు సీఎం కావడం ఏపీ ప్రజల అదృష్టమని వ్యాఖ్య

వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలని హితవు

అమరావతి : విజయవాడలో భారీ వరదలు వచ్చాక పది రోజుల్లోనే మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమయిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు.

## వైద్యుల డిమాండ్లకు తలొగ్గిన మమతా బెనర్జీ..

## కోల్‌కతా టాప్ కాప్ తొలగింపు..



- ఆరు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో డాక్టర్ల డిమాండ్లకు సీఎం తలొగ్గారు
- కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ని తొలగించేందుకు సీఎం ఓకే చెప్పారు
- నిరసన తెలిపే వైద్యులపై ఎలాంటి శిక్షార్హత చర్యల్ని తీసుకోబోమని బెంగాల్ సీఎం

# మహమ్మారి క్యాన్సర్‌కు ఎట్టకేలకు మందు కనుగొన్నారు!

ఢిల్లీ: క్యాన్సర్ వ్యాధికి మందు కనిపెట్టేందుకు పగలు రాత్రి శ్రమిస్తోంది. ఇప్పుడు మోడరన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ క్యాన్సర్‌కు కొత్త వ్యాక్సిన్‌ను కనుగొంది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్ అధ్యయనం మరియు పరిశోధనలో కొత్త మైలురాయిని సృష్టించింది. మోడరన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ రోగులకు కొత్త ఆశలు కల్పించింది. కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో ఉపయోగించిన అదే యంఆర్‌యన్‌ఎ టెక్నాలజీని ఉపయోగించి ఈ వ్యాక్సిన్‌ను తయారు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కనుగొన్న వ్యాక్సిన్ పేరు యంఆర్‌యన్‌ఎ-4359. కరోనా వ్యాక్సిన్ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలను ప్రమాదం నుండి వేరు చేస్తుంది. ఇదే విధమైన వ్యాక్సిన్ మోడల్ ఇప్పుడు క్యాన్సర్ వ్యాక్సిన్ అభివృద్ధికి విస్తరించబడింది. ప్రారంభ దశ క్లినికల్ ట్రయల్‌లో, ఈ వ్యాక్సిన్‌ను పెద్ద కణితులు ఉన్న 19 మంది రోగులకు మరియు క్యాన్సర్ కణితులు పెరుగుతున్న 8 మంది రోగులపై పరీక్షించారు. డా. దేబాషి యొక్క సర్కేర్ వ్యాక్సిన్ ట్రయల్ యొక్క ప్రధాన పరిశోధకుడి ప్రకారం, అధునాతన క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన ఆయుధం. చాలా ఆశతో, ఒక కొత్త అధ్యయనం ఎటువంటి దుష్ప్రభావాలు లేని అంటువ్యాధి క్యాన్సర్‌కు నివారణకు దారితీసింది. రానున్న కాలంలో క్యాన్సర్‌కు ఇది విజయవంతమైన చికిత్సగా నిలుస్తుందన్నారు.

# మందుబాబులకు గుడ్ న్యూస్.. అక్టోబర్ 1 నుంచే కొత్త మద్యం విధానం అమలు

అమరావతి : నూతన మద్యం పాలసీ పై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తో సచివాలయం వేదికగా మంత్రివర్గ ఉప సంఘం భేటీ అయింది. ఈ నేపథ్యంలో వారు కీలక నిర్ణయం తీసుకున్నారు. బుధవారం కొత్త మద్యం పాలసీని కేబినెట్ ఎదుట ప్రవేశ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం విధానం తీసుకొచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. '6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించాం.. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు ఇస్తాం.. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారు.. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డారు.. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తాం' అని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై మంత్రివర్గ ఉప సంఘానికి సీఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు.

# ఈనెల 18న 'యన్‌పిఎస్ వాత్సల్య' స్కీమ్ ప్రారంభం..

మొదటి పేజి తరువాయి

బంగారు బాటలు వేస్తుంటారు. ఏ కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటుంటారు. వాళ్లు ప్రయోజకులుగా ఎదిగిన రోజు పేరెంట్స్ ఆనందాలకు హద్దే ఉండదు. అంతలా సంబరపడిపోతుంటారు. పిల్లలకు మంచి విద్యను అందిస్తుంటారు, ఆస్తిపాస్తులు కూడా కూడబెడుతుంటారు. కొందరు తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్తు కోసం పలు పథకాల్లో ఇన్వెస్ట్ కూడా చేస్తుంటారు. ఆడపిల్లల చదువులకు, పెళ్లి ఖర్చులకు భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ముందుగానే పెట్టుబడులు పెడుతుంటారు. మరి మీరు కూడా మీ పిల్లల ఫ్యూచర్ కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా? అయితే మీకు గుడ్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం పిల్లల కోసం ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ ను తీసుకొచ్చింది. ఇందులో చేరితే భారీ ప్రయోజనాలను అందుకోవచ్చు. ఈ పథకాన్ని ఈ నెల 18న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించనున్నారు. మరి ఈ స్కీమ్ లో చేరేందుకు పిల్లల వయసు ఎంత ఉండాలి? బెనిఫిట్స్ ఏంటి? ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకోసం అద్భుతమైన పథకాలను ప్రవేశపెడుతున్నది. ముఖ్యంగా ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ ను తీసుకొచ్చి మంచి రాబడిని అందిస్తున్నది. ఆడపిల్లలు పుట్టారని బాధపడే తల్లిదండ్రులకు మహాలక్ష్మి పుట్టిందనుకునేలా చేస్తుంది ఈ స్కీమ్. ఇప్పుడు అమ్మాయిల కోసం ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ ను తీసుకొచ్చింది. ఈ ఏడాది పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్రం పిల్లలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రకటించింది. పిల్లల ఫ్యూచర్ కోసం దీర్ఘకాలం పాటు ఇన్వెస్ట్ చేయాలనుకునే తల్లిదండ్రులకు ఇది బెస్ట్ స్కీమ్ అంటున్నారు నిపుణులు. ఇప్పుడు ఈ పథకాన్ని సెప్టెంబర్ 18, 2024 రోజున ప్రారంభించనున్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పథకాన్ని లాంచ్ చేసిన తర్వాత విధి విధానాలు వెల్లడించనున్నారు. ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ లో 18 ఏళ్లలోపు బాలబాలికల పేరిట ఖాతా తెరవొచ్చు. తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు వారి పిల్లలపేరిట అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. పిల్లలు మేజర్లు అయ్యాక ఆ ఖాతాలను సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా మారుస్తారు. నేషనల్ పెన్షన్ స్కీమ్ ను మరింత విస్తరించేందుకు ఎన్ పీఎస్ వాత్సల్య పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా కాంపౌండింగ్ ప్రయోజనాన్ని పొందవచ్చు. అంటే వడ్డీపైన వడ్డీ లభిస్తుంది. మైనర్లుగా ఉన్నప్పుడే ఈ ఖాతా తీసుకోవడం వల్ల రిటైర్ మెంట్ నాటికి పెద్ద మొత్తంలో డబ్బు చేతికి అందుతుంది. సాధారణంగా ఎన్‌పీఎస్ స్కీమ్‌లో టైర్ 1, టైర్ 2 అనే రెండు ఖాతాలు ఉంటాయి. టైర్-1 ప్రాథమిక పింఛను అకౌంట్, ఇందులో చేరినపపుడు విత్ డ్రాలపై పరిమితులు ఉంటాయి. ఇక టైర్-2 అనేది స్వచ్ఛంద పొదుపు పథకం. రిటైర్మెంట్ తర్వాత అంటే 60 ఏళ్లు వచ్చాక ఎన్‌పీఎస్ నిధిలో 60 శాతం డబ్బులు ఒకేసారి తీసుకోవచ్చు. మిగిలిన 40 శాతంతో యాన్యుటీ పథకాలు కొనుగోలు చేయాలి. దీని ద్వారా నెల నెలా చేతికి పెన్షన్ వస్తుంది. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీసీడీ (1బీ) ద్వారా రూ.50 వేల వరకు పన్ను మినహాయింపు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఇది సెక్షన్ 80సీ కింద రూ.1,50,000లకు అదనం. అంటే ఎన్ పీఎస్ వాత్సల్య స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2 లక్షల వరకు పన్ను మినహాయింపులు పొందవచ్చు.

# మోదీకి చంద్రబాబు,రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. "గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోదీ గారికి జన్మదిన శుభాకాంక్షలు. దేశ సేవ చేసేందుకు ఆయనకు మంచి ఆరోగ్యాన్ని, సంపూర్ణ జీవితాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. మోదీ విజనరీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" అని చంద్రబాబు ట్వీట్ చేశారు. "గౌరవనీయులైన ప్రధాని మోదీ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మన దేశాన్ని పురోగతి దిశగా నడిపించేలా ఆయనకు మనోబలాన్ని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని రేవంత్ ట్వీట్ చేశారు.

# వరుస రైలు ప్రమాదాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఈ రైలు ప్రమాదాల వెనుక ఏవైనా కుట్రలు, కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామన్నారు. ప్రభుత్వ పనితీరుపై ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏ విషయంలోనైనా ఎలాంటి కుట్రలైనా ఉంటే ఎక్కువ రోజులు దాగి ఉండవన్నారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్ వర్క్ పరిరక్షణకు తమ ప్రభుత్వం అతి త్వరలో కీలక చర్యలు తీసుకోనుందన్నారు. రైల్వే భద్రత విషయమై మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చించినట్లు తెలిపారు. రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూల కారణాలపై దర్యాప్తు చేస్తామన్నారు. కారణం ఏదైనా ప్రభుత్వం వీటిపై దృష్టి సారిస్తోందన్నారు. ఇది కుట్ర అయితే ఎక్కువ కాలం కొనసాగదని స్పష్టం చేశారు. లోపాలు ఉంటే మాత్రం సరి చేస్తామని తెలిపారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో 38 రైలు ప్రమాదాలు జరిగాయని ప్రతిపక్షం ఆరోపిస్తోందని, కానీ అవన్నీ చిన్న ఘటనలే అని స్పష్టం చేశారు. ఈ వంద రోజుల్లో ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేశామన్నారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందన్నారు. కాగా, కొన్నిరోజులుగా దుండగులు రైల్వే పట్టాలపై ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇనుపరాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి అంశాలపై అమిత్ షా స్పందించారు.

# అది చంద్రబాబుకే సాధ్యమయింది : రామ్మోహన్ నాయుడు

మొదటి పేజి తరువాయి



ఇది తాను మాత్రమే చెప్పడం లేదని... వరదల వల్ల ఇబ్బంది పడిన ఏ ఒక్కరిని అడిగినా చెపుతారని అన్నారు. సీఎం హోదాలో ఉండి కూడా ఒక సామాన్యుడిలా ఇంటింటికీ వెళ్లి అందరినీ కలిసి వారిలో భరోసాను కల్పించారని చెప్పారు. 74 ఏళ్ల వయసులో కూడా కష్టపడే మనస్తత్వం ఉన్న చంద్రబాబు సీఎంగా దొరకడం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. రాష్ట్రం కోసం చంద్రబాబు ఇంతగా కష్టపడుతుంటే... వైసీపీ రాజకీయాలు చేస్తోందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. వాళ్లు ఏం చేసినా ప్రజలు పట్టించుకోవడం లేదని.. అందుకే సహించలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు పద్ధతి మార్చుకోవాలని... లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు. విపత్తులు సంభవించినప్పుడు రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు.

# ఇటు చంద్రబాబు - అటు మోడీ.. వీరి రికార్డులు అన్‌స్టాపబుల్...!

మొదటి పేజి తరువాయి

నాయకులు ఈ తరహా రాజకీయాలు చేసిన చరిత్ర వీరితోనే ప్రారంభ మవుతుందనడంలో సందేహం లేదు. వీరితోనే ముగిసినా ఆశ్చర్యం లేదు. మంగళవారం (సెప్టెంబరు 17) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 74వ పుట్టిన రోజు. ఈ సందర్భంగా దేశం మొ త్తం మోడీ స్మరణలో మునిగిపోయింది. అయితే.. ఇదే వయసున్న ఏపీ సీఎం చంద్రబాబు పేరు కూడా ఈ రోజు యాదృచ్ఛికంగా జాతీయ మీడియాలో ప్రముఖంగా వచ్చింది. దీనికి కారణంగా గుజరాత్‌లో జరుగు తున్న పునరుత్పాదక ఇంధన వనరుల సమ్మేళనంలో సోమవారం సీఎం చంద్రబాబు చేసిన అద్భుత ప్రసంగమే. ఈ ప్రసంగాన్ని యథాతథంగా గుజరాత్ సహా జాతీయ మీడియా ప్రచురించింది. అయితే.. ఇటు ప్రధాని.. అటు సీఎంల జోష్ నేపథ్యంలో ఇరు వురునేతల అభిమానులు కూడా.. వారి రాజకీయ ప్రస్థానాలను స్మరించుకుంటున్నారు. మోడీ విషయానికి వస్తే.. అనేక ఇబ్బందులు .. అనే మరకలు.. మచ్చలను దాటుకుని 2000-2001 మధ్య గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు. చంద్రబాబు విషయానికి వస్తే.. 1995-96 మధ్య ఒక అనూహ్యమైన పరిస్థితిలో ముఖ్యమంత్రి అయ్యారు. చంద్రబాబు వరుసగా రెండు సార్లు అధికారంలోకి వస్తే.. మూడు సార్లు మోడీ సీఎం అయ్యారు. ఈ క్రమంలో చంద్రబాబుకు ఒకదఫా ప్రదాని అయ్యే అవకాశం కూడా వచ్చింది. కానీ, ఆయనే వదులుకు న్న విషయం తెలిసిందే. మోడీకి మాత్రం విధిలేని పరిస్థితిలో బీజేపీ నుంచి ప్రధాని ఆఫర్ వచ్చింది. రెండుమూడు నెలల తర్వాత మార్చేయాలని అనుకున్న బీజేపీ అగ్రనాయకత్వం మూడు దఫాలుగా ఆయననే కొనసాగించింది. ఇక, ఏపీలో టీడీపీ వస్తుందో రాదో అని అనుకున్న



సమయంలోచంద్రబాబు విశ్వరూపం ప్రదర్శించారు. ఫలితంగా టీడీపీ గెలుపు గుర్రం ఎక్కింది. ఇలా.. కొన్ని సారూపత్యలు ఉన్నాయి. ఇక, ఇద్దరూ విజనరీ లీడర్లే కావడం గమనార్హం. ఇద్దరూ భవిష్యత్ దార్శనికులే కావడం మరింత విశేషం. సో.. ఇటు చంద్రబాబు-అటు మోడీ.. వీరి రికార్డులు అనితర సాధ్యం!!

# సీఎం రాష్ట్రానికి మేలు చేస్తు న్నాడా.. కీడు చేస్తున్నాడా..?

మొదటి పేజి తరువాయి




అప్పులు చేసిందంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్లోబల్ ను మించేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఫైర్ అయ్యారు. మెదక్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజా పాలన లో రాష్ట్రం అప్పుల పాలైందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి రాష్ట్రానికి మేలు చేస్తున్నాడా కీడు చేస్తున్నాడా అనేది అర్థం కావడం లేదన్నారు. బాధ్య తాయుత, రాజ్యాంగ పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలే పర మావధిగా పని చేయాలి అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో పాటుపడాలి అంటే చిల్లర మల్లర రాజకీయ మాటలతో సాధ్యం కాదని హితవు చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కు కూడా ఇలాంటి వ్యాఖ్యలు మంచి కావన్నారు. అబద్ధాల పునాదుల పై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 16 వ ఆర్థిక సంఘం ముందు మళ్ళీ అవే అబద్ధాలను వల్లే వేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టులాడుతుందని స్వయంగా సీఎం పదే పదే మాట్లాడడం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేయడమేనన్నారు. రాష్ట్రం రూ. 6.85 లక్షల కోట్ల అప్పుదన్న తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నాళ్ళు చేస్తారని ప్రశ్నించారు. పబ్లిక్ మీటింగ్, ప్రచార సభల్లో, 16 వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజా పాలన దినోత్సవం వేదిక కూడా అబద్ధాలు మాట్లాడారని అన్నారు. 9 ఏళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధనం పెట్టుబడి సంక్షేమం కోసం చేసిన అప్పురూ. 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ సాక్షిగా చెప్పమని తెలిపారు. తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి ఎన్ని ఆస్తులు సృష్టించమో, ఎంత సంపద సృష్టించామో లెక్కాలతో సహా చెప్పమని అన్నారు. అయినా రూ. 6.85 లక్షల కోట్లు అప్పు అంటూ, దివాళా తీసిందని రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందంటూ ప్రచారం చేయడం సీఎంగా తగునా, ఇది పాపం కదా అని నిలదీశారు. తొమ్మిదేళ్ళ పాలనలో దేశంలోనే తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో రాష్ట్రం నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదన్నారు. స్థూల ఉత్పత్తి లో రాష్ట్రం 160 శాతం బీఆర్ఎస్ పాలనలో పెరిగిందని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్పడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా అని ప్రశ్నించారు. రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్ధకం చేసి బావి తరాలకు శిక్ష వేస్తారా అని ప్రశ్నించారు. అబద్ధపు పునాదుల పై అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. పక్కా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేల పెన్షన్ అందజేశారని, కానీ తెలంగాణలో మాత్రం ఇప్పటికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరు గ్యారంటీ లు, రెండు లక్షల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. అభివృద్ధి చేయలేక చేతకాని తనాన్ని బీఆర్ఎస్ పై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి, ప్రజల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. అమరుల స్థూపం వద్ద తెలంగాణ ద్రోహులే ఉన్నారని, అమర వీరుల ఆత్మ ఘోషిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో మతకలహాలు అరికట్టడం లో విఫలం...

పది నెలల పాలనలో శాంతి భద్రతలు రాష్ట్రం లో పూర్తిగా లోపించాయని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో 1900 అత్యాచారాలు, 206 హత్యలు జరిగాయని, వాటిని అరికట్టడంలో శ్రద్ధ పెట్టని ప్రభుత్వం ప్రతిపక్షాల పై కేసులు, ఇళ్ల పై, ఎమ్మెల్యేల పై దాడులు చేయిస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ ను గాలికొదిలేసి పగ, ప్రతీకారాలు తీర్చుకుంటుందన్నారు. మైనార్టీలకు, మహిళలకు భద్రత లేకుండా పోయిందని, ఎస్సీ, ఎస్టీ లకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే మత విద్వేషాలు జరిగాయి. మెదక్, జైనూర్, వనపర్తి, దౌల్తాబాద్, చెంగిచెర్ల, నిజామాబాద్ రేవ్ పూర్ ప్రాంతాల్లో ఘర్షణలు జరిగాయని అన్నారు. ఇప్పటివరకు సీఎం సమీక్ష చేయలేదని, బాధితులకు పరిహారం కూడా ఇవ్వడం లేదన్నారు. మోయినా బాద్ లో ఓ మజీద్ ను రియల్ మాఫియా కూల్చిందని, తొమ్మిది నెలల్లో ఎన్నో ఘటనలు జరిగాయని ఆరోపించారు. మత విద్వేషాలు మెదక్ లో 20, 30 ఏళ్లలో ఎప్పుడు జరుగలేదని, ప్రెస్ మీటింగ్ ఎందుకు పెట్టడం లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. హిందూ, ముస్లిం ఆస్తులు దెబ్బ తిన్నాయని, బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మత కలహాలు జరిగితే రాష్ట్ర అభివృద్ధి కుంటు పడుతుందని, సంఘటనలు జరిగిన ప్రాంతాల్లో పోలీసుల పై చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మధుసూదన్ రావు, అంకిరెడ్డి కృష్ణా రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్ లు ఉన్నారు.

# నేను ఫామ్ హౌస్ సీఎంను కాను: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ప్రతి ఏటా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. గత పదేళ్లగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకి వెళుంటే... తనపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మన రాష్ట్రానికి రావాల్సిన వాటి కోసం ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లడానికైనా తాను సిద్ధమని అన్నారు. తాను ఫామ్ హౌస్ సీఎం కాదని... పనిచేసే సీఎంనని చెప్పారు. "తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. ఆ పిడికిలి పోరాటానికి సంకేతం. తెలంగాణలో అన్ని జాతులు, కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం అందులో ఇమిడి ఉంది. ఈ ఐక్యతను, ఈ సమైక్యతను దెబ్బతీసే విధంగా సెప్టెంబర్ 17ను కొందరు వివాదాస్పదం చేయడం మంచిది కాదు. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణ యం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయి గా పాలన ఉంటుంది. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే మా కార్యాచరణ" అని సీఎం చెప్పారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా, సంక్షిప్త నామాన్ని టీజీగా మార్చడం, సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ, గద్దర్ పేరిట అవార్డులు, మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును ఖరారు చేయడం వంటి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి చేపట్టిన అనేక చర్యలను ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు.

# పేదలకు గుడ్ న్యూస్.. డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

జమ చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మంగళవారం మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో దళితబంధు రెండో విడత లబ్ధిదారులు 847 కుటుంబాలకు 15 కోట్ల 54 లక్షల 32 వేల 620 రూపాయల మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. నిరంకుశ రాచరిక పరిపాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య పరిపాలనలోకి వచ్చినందున ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఈ ప్రకటనను వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే అవుతుందన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరమ పవిత్రమని, వీటిని గౌరవించే ప్రతి ఒక్కరు ప్రజాప్రభుత్వం ప్రకటించిన సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా స్వాగతించి గౌరవించాలన్నారు.

**త్వరలో ఇందిరమ్మ ఇండ్లు..**

రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని భట్టి చెప్పారు. ఇప్పటికే భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఆరు లక్షల రూపాయలు ఇతర లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ అందిస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం సాగు ద్వారా రైతులు చేసే ఆహార ఉత్పత్తులను విక్రయించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి కొనుగోలు దారులతో నేరుగా రైతులకు ఒప్పందం చేయిస్తుందని వెల్లడించారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పిస్తాం ముందున్నారు. మధిర నియోజకవర్గం లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చే స్వయం సహాయక సంఘాల మహిళలకు సంపూర్ణ సహకారం అందిస్తానని వెల్లడించారు. గత ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్లో పెట్టిన ఆసుపత్రి మందుల బిల్లులు, కల్యాణ లక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మికుల గౌరవ వేతనం, హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలను ప్రజా ప్రభుత్వం క్లియర్ చేసిందని వెల్లడించారు.

మధిర ప్రజలు తలెత్తుకునే విధంగా పరిపాలన చేస్తా

తనకు ఓట్లు వేసి గెలిపించిన మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకునే విధంగా మీ శాసనసభ్యుడిగా ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నానని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం అంకితభావంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడానికి సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడం కోసమే పని చేస్తానని చెప్పారు. దళితబంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని,. బెదిరించి తీసుకువెళ్లడం నేరమని గుర్తు చేశారు. లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా యంత్రాంగం పై ఉందన్నారు.

# వైద్యుల డిమాండ్లకు తలొగ్గిన మమతా బెనర్జీ.. కోల్‌కతా టాప్ కాప్ తొలగింపు..

ఢిల్లీ :కోల్‌కతా ట్రైనీ వైద్యురాలి అత్యాచారం, హత్య సంఘటన తర్వాత యావత్ దేశంలో నిరసన, ఆందోలనలు నెలకొన్నాయి. ఇప్పటికీ బెంగాల్ వ్యాప్తంగా డాక్టర్లు నిరసన తెలు పుతూనే ఉన్నారు. ఇదిలా ఉంటే, సోమవారం డాక్టర్ల తో ముఖ్య మంత్రి మమతా బెనర్జీ సమావేశం విజయ వంత మైంది. ఆరు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో డాక్టర్ల డిమాండ్లకు సీఎం తలొగ్గారు. వైద్యులు చేసిన నాలుగు డిమాండ్లలో ప్రభుత్వం ఆమోదించింది. అత్యాచారం-హత్య కేసు విచారణను ఇప్పటికే సీబీఐ చేపట్టింది. ఇది కూడా డిమాండ్లలో ఉంది. కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ని తొలగించేందుకు సీఎం ఓకే చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు నిరసన చేపడుతామని వైద్యులు వెల్లడించారు. కోల్‌కతా కమిషనర్‌తో పాటు ఆరోగ్య శాఖలో ఇద్దరు ఉన్నతాధికారుల్ని కూడా తొలగించనున్నట్లు తెలుస్తోంది. జూనియర్ వైద్యుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ రాజీనామాకు సిద్ధమని సమావేశంలో చెప్పారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు వినీత్ కొత్త సీపీకి బాధ్యతలు అప్పగిస్తారు" అని మమతా బెనర్జీ తెలిపారు. వైద్యులు ప్రతిపాదించిన 5 డిమాండ్లకు సీఎం అంగీకరించినట్లు తెలిసింది. ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్ల డిమాండ్లను చీఫ్ సెక్రటరీ నేతృత్వంలోని కమిటీ పరిశీలిస్తుందని ఆమె తెలిపారు. నిరసన తెలిపే వైద్యులపై ఎలాంటి శిక్షార్హత చర్యల్ని తీసుకోబోమని మమతా బెనర్జీ చెప్పారు.

# తెలంగాణ రాజకీయాల్లో అరుదైన ఘటన.. ఒకే వేదికను పంచుకోనున్న రేవంత్, కేటీఆర్!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. దాంతో ప్రతీ విషయంలోనూ స్పందిస్తోంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, ప్రజా సమస్యలపై నిత్యం రేవంత్‌ను, ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్నారు. ముఖ్యంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వీరిద్దరూ సమయం దొరికిందంటే చాలు ఒకరిపై ఒకరు ఘాటు విమర్శలు చేసుకుంటూనే ఉంటారు. నిత్యం ఒకరిమీద మరొకరు ఫైర్ అయ్యే.. ఈ ఇద్దరు ఈ నెల 21న ఒకే వేదికను పంచుకోబోతున్నట్లు తెలుస్తోంది. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. దీంతో ఆయన సంస్మరణ సభను ఈ నెల 21న హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు కేటీఆర్‌కూ ఆహ్వానం పంపించారు. వారు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు.

# ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్



ఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేశారు. కాబోయే ముఖ్యమంత్రి అతిశీ, ఇతర కేబినెట్ మంత్రులతో కలిసి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి చేరుకున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు ఆయన తన రాజీనామా పత్రాన్ని అందించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నూతన శాసన సభా పక్ష నేతగా అతిశీ ఎంపికైనట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో ఢిల్లీ నూతన సీఎంగా అతిశీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఢిల్లీ ప్రయోజనాల దృష్ట్యా జైల్లో ఉన్నప్పుడు రాజీనామా చేయవద్దని కేజ్రీవాల్ భావించారని, అందుకే ఆయన బయటకు వచ్చాక రాజీనామా చేస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ వెల్లడించారు. జైలు నుంచి బయటకు వచ్చాక ఢిల్లీ ప్రజల ముందు తన నిజాయతీని నిరూపించుకోవాలనే ఉద్దేశంతో రాజీనామా చేసినట్లు తెలిపారు. కేజ్రీవాల్ ప్రజాకోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నారు. ప్రజలు అతనిని మరోసారి సీఎంగా ఎన్నుకునే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగబోరన్నారు.

శుభోదయ తెలుగు దినపత్రిక
బుధవారం - 18 - సెప్టెంబర్- 2024

## సింగరేణి ప్రధాన కార్యాలయము నందు తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం ను పురస్కరించుకొని కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయము నందు తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిఎం జక్కం రమేష్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా ముఖ్య అతిధి జక్కం రమేష్ కార్పొరేట్ పరిధిలోని అన్ని విభాగాల జనరల్ మేనేజర్లు మరియు యూనియన్ నాయకులు మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిఎం(సిపిపి) జక్కం రమేష్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం లో జిఎం(సిపిపి) జక్కం రమేష్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి , కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, సెక్యూరిటీ సిబ్బంధి, ఉద్యోగులు , అప్రెంటిస్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులు మరియు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## ఆర్.జి-3 ఏరియా లో పర్యటించిన ఉపరితల గనుల జి.ఎం



పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సిహెచ్ స్వామి) (నేటి శుభోదయ): ఉపరితల గనులలో పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించుకోవాలని ఉపరితల గనుల జనరల్ మేనేజర్ డి.వి.ఎస్. సూర్యనారాయణ రాజు అన్నారు.మంగళవారం ఆయన రామగుండం-3 ఏరియాలోని జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, ఉపరితల గనులలో యంత్రాల వినియోగం, వాటికి కావలసిన విడిభాగాలు,పరికరాలు మొదలగు విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఓ.సి.పి -2 ఉపరితల గనిని సందర్శించి యంత్రాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపరితల గనులలో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ,ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, సి.హెచ్.పి, డిజిఎం కాశీ విశ్వేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్,ఎం.నాగరాజు తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు గోలివాడ ప్రసన్నకుమార్



పెద్దపల్లి జిల్లా ప్రతినిది(నేటి శుభోదయ): పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి తరువాత జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ "1947 ఆగష్టు 15 రోజునుండి భారత దేశ ప్రజలు స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటుంటె, తెలంగాణ ప్రజలు మాత్రం నిజాంల నిరంకుశ పాలన క్రింద నలిగిపోయారని, రజాకార్ల అకృత్యాలకు తెలంగాణ మహిళలు బలైపోయారని, అలాంటి సమయంలో భారతదేశ మొట్టమొదటి హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో చేపట్టి 17 నాడు నిజాంను గద్దెదించి, తెలంగాణ ప్రజలకు నిజాంనిరంకుశ పాలన నుండి విమోచనాన్ని కలిగించారని, కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించకుండా, ప్రజాపాలన దినోత్సవం గా జరపడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని, చరిత్రను వక్రీకరించడమేనని". అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, రాష్ట్ర నాయకులు సుంకె రాజు నేత, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుళ్లపల్లి రాజ్ కుమార్, నాగుల శివకుమార్, మొలుగూరి మహేష్, వెంగళ బలరాం రెడ్డి, మోడం సదానందం గౌడ్, గంజి భస్కర్, సిద్దం శ్రీధర్, అనుముల్ల రాం రెడ్డి, కన్నూరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీర్ ఎన్. రామకృష్ణ ను సన్మానించిన జిఎంలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిది(నేటి శుభోదయ): ఇంజనీర్స్ డే పురస్కరించుకొని ఆర్ జి త్రీ జిఎం కార్యాలయంలో సివిల్ ఇంజనీర్ (డివైఎస్ఈ) ఎన్.రామకృష్ణ ను ఆర్ జి త్రీ జి ఎం నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఏరియా ఇంజినీర్కె. యాదయ్య ,ఎస్వోటు .జీ. ఎంజి.రఘుపతి,ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ అధికారి ఐఈడి డి.జి.ఎం కే.చంద్రశేఖర్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సి హెచ్ పి డి జి ఎం. కాశీ విశ్వేశ్వరరావు, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటి అధికారి షబ్బీరుద్దీన్, నాణ్యత అధికారి బి.వి. సత్య నారాయణ, ఐ టి అధికారిని ఆర్.రాజేశ్వరి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో గుడ్ న్యూస్ రేఖపల్లికి విజయవాడ బస్..డిపో మేనేజర్ ...








వి.ఆర్.పురం,ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ)సెప్టెంబర్17:-వరరామచంద్రాపురం,మండల ప్రజలకు శుభవార్త,రేఖపల్లికి గతంలో వచ్చినట్లుగానే కూనవరం,రేఖపల్లి,కి విజయవాడ బస్ ప్రారంభిస్తామని డిపో మేనేజర్ హామీఇచ్చారని మీడియా ద్వారాతెలిపారు.అలాగే కూనవరం,వచ్చే ప్రతీ సర్వీసును(బస్) రేఖపల్లి వచ్చే విధంగాచర్యలు తీసుకోవాలని ఆర్టీసీకి ఆదాయం వచ్చే అవకాశం ఉందని,ఆర్టీసీ అధికారులు చొరవ చూపాలని,సుమారు 60 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


# కొత్తగూడెం ఏరియాలో స్వచ్చతా స్పెషల్ కంపెయిన్ 4.0 కార్యక్రమంను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (నేటి శుభోదయం): సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తంగా స్వచ్చతా స్పెషల్ కంపెయిన్ 4.0 కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యలయం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరుకావడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్థ సి%ఆ%ఎండి ఎన్ బలరాం దిశా నిర్దేశాలతో సింగరేణి వ్యాప్తంగా ఈ నెల సెప్టెంబర్ 16 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు ప్రిపరెటరీ ఫేస్ (సన్నాహక దశ) స్వచ్చతా పై వివిధ కార్యక్రమానికి పిలుపు నిచ్చారని అన్నారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిస్పెంసరీలలో,డిపార్ట్మెంట్లలో, ఆఫీసులలో ఈ కార్యక్రమం నిర్వహించుకొనున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్లీన్లెన్స్ ఆఫ్ సైట్స్ ఫర్ స్పేస్ మేనేజ్మెంట్ అండ్ బ్యూటీఫికేషన్ ఆఫ్ ఆఫీసెస్ అని తెలియజేసారు. అనంతరం అక్టోబర్ మాసం 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఇంప్లిమెంటేషన్ పేస్ (ఆచరణ దశ) గా వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పని వద్ద, ఇంటి వద్ద పాటించవలసిన శుభ్రత, ప్లాస్టిక్ నివారణ, ప్రచారము మొదలుగు కారక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. అలాగే ఈరోజు స్వచ్చతా ప్రతిజ్ఞ ను చేయించి స్వచ్ఛత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు జిఎం ఆఫీస్ ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం ఎం శ్రీ రమేష్, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం(ఈఅండ్ఎం) వి. దుర్గా ప్రసాద్, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎస్. సదానందం, ఎస్.యోహన్, తోట. సత్యనారాయణ, ఎం.మురళి, జి.సంఘమిత్ర, బి మాధవ్, కే.శేషాశ్రీ, బి.తౌర్య ఇతర అధికారులు మరియు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### మంతపురి రాజుగౌడ్,కాంపెల్లి కనకేష్ పటేల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం కేటాయించినటువంటి స్థలంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు మరియు కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుల పిలుపు మేరకు పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం వ్యక్తం చేస్తూ పాల్వంచలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఈ నిరసన కార్యక్రమానికి నాయకత్వం వహించినటువంటి పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మరియు పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ లు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2023 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని సగర్వంగా చాటాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట స్థలం కేటాయించడం జరిగినది. కానీ గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ కాంగ్రెస్ నాయకుల కనుసన్నలలో తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తూ, ఢిల్లీ కాంగ్రెస్ నాయకుల అడుగులకు మడుగులు వత్తుతూ వారు ఆదేశించినట్లుగా సచివాలయం ముందర తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడైన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని తీవ్రంగా అవమానపరిచారని తక్షణమే ఆ ప్రదేశం నుండి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అక్కడి నుండి తొలగించి సగౌరవంగా గాంధీభవన్ కు పంపించి ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీరామమూర్తి, పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, భూక్య చందు నాయక్, సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, వాడపల్లి మహేష్, భూక్యా వీరన్న, పూజల ప్రసాద్, కంచర్ల రామారావు, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, భాస్కర్, జమ్ముల రాజశేఖర్, గిద్దలూరి శివసాయి, సాయిరాం, బాలినేని సుధాకర్, బాలినేని దుర్గారావు, జమ్ముల బాలాజీ, సాయి కుమార్, యాకేష్, హరి, దినేష్, రమేష్, రామకృష్ణ (ఆర్కే), పజిల్, కిరణ్, రాపోలు రవి, వలగాని సందీప్, రఘు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యంతో సంస్థ మనుగడకే ప్రమాదం

### సింగరేణి రక్షణకు నడుంబిగించండి కార్మికులకు మిర్యాల రాజిరెడ్డి పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి శుభోదయ): సింగరేణి సంస్థలో రోజురోజుకు పెరిగిపోతున్న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం వలన సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. సింగరేణి సంస్థ నియమ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని అధికారులపై కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు ఆయన ఆరోపించారు. సంస్థ అభివృద్ధి,విస్తరణ కోసం కాకుండా వ్యక్తిగత పనులు చేయాలని ఇచ్చిన ఆదేశాలను పాటించని అధికారులపై వేటుకు సిద్ధపడటం దుర్మార్గమని ఆయన అన్నారు. సింగరేణిలో జనరల్ మేనేజర్ స్థాయి అధికారులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్న కొందరు ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పు పట్టారు. గత పాతికేళ్లుగా సింగరేణి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా గెలిచిన కార్మిక సంఘం సూచన మేరకు నియమించేవారని, ప్రస్తుతం ఎమ్మెల్యేలు సిఫారసులేఖలు ఇవ్వడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కొత్తగా బదిలీ వర్కర్లుగా సంస్థలో చేరిన ఉద్యోగులను సర్ఫేస్ లో పని కల్పించాలని అధికారులపై ఒత్తిడి చేయడం తగదని హితవు పలికారు. మెడికల్ బోర్డు లో భారీ ఎత్తున అవినీతి జరుగుతున్నదని, అధికారుల పోస్టింగులలో కూడా ప్రజాప్రతినిధుల జోక్యం పెరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు, క్వార్టర్ల కేటాయింపులో కూడా ప్రజాప్రతినిధులు నేరుగా అధికారులను ఆదేశించడం శోచనీయం అని అన్నారు. సి ఎస్ ఆర్ నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నాయని పేర్కొన్నారు. బదిలీ వర్కర్ తో పాటు ఇతర ఉద్యోగ నియామక పత్రాలు ముఖ్యమంత్రి చేతుల మీదగా ఇప్పించడం హాస్యాస్పదమని రాజిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇటీవల కాలంలో సింగరేణి సంస్థ చేపట్టే ప్రతి పనిలో ప్రజాప్రతినిధుల జోక్యం వలన అధికారులు స్వతంత్రంగా, నిర్భయంగా సంస్థ అభివృద్ధి కోసం పనిచేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ముక్కు సూటిగా, నిబంధనలకు అనుగుణంగా పనిచేసే అధికారులను భయపెట్టి, బురద చల్లి పదవీ నుంచి తప్పించాలని కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థ మనుగడకు ప్రజాప్రతినిధుల తీరు గొడ్డలి పెట్టుగా మారిందని అన్నారు. ప్రజా ప్రతినిధులను కట్టడి చేయాలని, సంస్థ నియమ నిబంధనల మేరకు నడుచుకునే విధంగా కార్మికులే కదలాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సింగరేణి సంస్థను ప్రజాప్రతినిధుల భారీ నుండి కాపాడుకోవడానికి కార్మికులు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతులకు శాపమైన పాలకుల నిర్లక్ష్యం ఆయకట్టు పరిధిలో ఎండుతున్న పంటలు కాల్వగండ్లను త్వరగా పూడ్చండి




### రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు

ఖమ్మం(నేటి శుభోదయ): పాలకుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని ప్రాజెక్టుట్లు నీటితో కళలాడుతున్నా పంటలు ఎండిపోతున్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తిగోవిందరావు ఆరోపించారు. కాలువలకు గండ్లుపడి 15 రోజులు గడిచినా, నిర్లక్ష్యం కారణంగా మరమ్మతు పనులు పూర్తికాలేదని ఆయన తెలిపారు. రైతు సంఘం జిల్లా సమితి సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండపర్తిగోవిందరావు మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా సాగర్ కాలువకు, పాలేరు పాత కాలువకు గండ్లు పడ్డాయని యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు పూర్తి చేయలేక పోవడం శోచనీయమన్నారు. వారం రోజులుగా విపరీతమైన ఎండలు కాస్తున్నాయని వరిపొలాలతోపాటు మెట్టపంటలు కూడా సాగునీరు అందక ఎండిపోతున్నాయని గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు వరదల కారణంగా నష్టపోయారని మిగిలిన పంటలు ఇప్పుడు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం నాగార్జున సాగర్ తోపాటు పాలేరు పాత కాలువకు నీరు వదిలి పంటలను కాపాడాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని గోవిందరావు హెచ్చరించారు. ప్రాజెక్టుల నిండా నీరు వున్నా పంటలు ఎండటానికి సరైన పర్యవేక్షణ లేకపోవడం సకాలంలో పనులు జరగకపోవడమేనని ఆరోపించారు. రైతు రుణ విషయంలో ప్రభుత్వం జాప్యం ఇబ్బందికరంగా మారిందని 2 లక్షల లోపు రుణాలు 60 శాతం మాఫీ కాలేదని 2 లక్షల పైవడిన రుణాలకు పైబడి ప్రభుత్వం ప్రకటన చేయలేదన్నారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న రైతులకు సంబంధించి రుణమాఫీని అమలు చేయాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎరువులు, విత్తనాలు ఉచితంగా రైతులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి చిన వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, ఎడ్లపల్లి శంకరయ్య, బొడ్డు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## విలీన మండలాల సమస్యలు నారా లోకేష్ కి వివరించాం

### ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి విజయ భాస్కర్ దంపతులు



వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ)సెప్టెంబర్17:-విలీన మండలాల సమస్యలు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ను మర్యాద పూర్వకంగా కలిసి వివరించామని, రంపచోడవరం, నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి,ఉదయ్ భాస్కర్,దంపతులు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు,భూమి అధికంగాఉందని, గతప్రభుత్వం తొలగించిన సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించాలని,విజ్ఞప్తి చేసేశామన్నారు. విలీన మండలాల చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల ప్రజలు పడుతున్న కష్టాలను వివరించి,వారికి పోలవరం ప్యాకేజీనిఇప్పించి,వారికి పునరావాసం కల్పించాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని కోరడం జరిగిందని వారు స్పష్టంచేశారు. ముఖ్యంగా!పోలవరం విలీన నాలుగు మండలాల చింతూరు, కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాక ప్రజలు పడుతున్న కష్టాలపై పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.అక్కడి పోలవరం నిర్వాసితుల పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని,ప్యాకేజీ ఇప్పించి పునరావాసం కల్పించాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.అదేవిధంగా రంపచోడవరం,నియోజకవర్గంలో పలుప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నందున ఖాళీలను భర్తీ చేయాలని కోరడం జరిగింది.దీనికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్, సానుకూలంగా!స్పందించారని తెలిపారు.

## బాలాపూర్ లడ్డును 30,1000కి కైవసం చేసుకున్న కొలను శంకర్ రెడ్డి



బడంగ్ పేట్ **(నేటి శుభోదయ):** గణనాధుని లడ్డూ వేలం పాటలో బాలాపూర్ ఎప్పుడు ఒక రికార్డు సృష్టించడం మనం చూస్తున్నాం. రికార్డు స్థాయిలో 27 లక్షలు పలికిన ఈ సంవత్సరం మరో రికార్డును సృష్టించింది. ఈ సంవత్సరం మండప నిర్వాహకులు వేలం పాట నిర్వహించారు. వేలంపాటలో పాల్గొనే సభ్యులు ముందస్తుగా గత సంవత్సరం పలికిన 27 లక్షల రూపాయలను డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని కొత్త కండిషన్ పెట్టగలడంతో వేలంపాట పాడేందుకు ముందుకు వచ్చారు. ఓరాహోరీగా జరిగిన లడ్డు వేలం పాటలో పోటాపోటీన వేలం పాటను పాడడం జరిగింది. బాలాపూర్ గణనాధుని లడ్డూను కైవసం చేసుకున్న వారందరికీ జీవితంలో అన్ని కలిసొచ్చాయని గతంలో లడ్డును సొంతం చేసుకున్న నిర్వాహకులు చెప్పడం ఇక్కడి ప్రాముఖ్యత. పలు ప్రాంతాల వారు బాలాపూర్ వినాయకుడి లడ్డూను సొంతం చేసుకుంటే తమకు సకలం సర్వం కలిసొస్తాయని నమ్ముతారు. అందుకే ఎన్ని లక్షలు వెచ్చించైనా లడ్డూను సొంతం చేసుకోవాలని అది వారి అభిప్రాయం. 27 లక్షలు డిపాజిట్ చేసి లడ్డున కైవసం చేసుకునేందుకు ఆరుగురు మధ్య పోటీ నెలకొంది. చివరకు మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని భారతీయ జనతా పార్టీ సింగల్ విండో మాజీ చైర్మన్ కొలను శంకర్ రెడ్డి 30.1000లక్షలకు సొంతం చేసుకున్నారు. బాలాపూర్ వినాయకుడి లడ్డూను తాను సొంతం చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా బాలాపూర్ లడ్డూను కైవసం చేసుకోవాలనుకున్న తన కోరిక నేటితో నెరవేరిందని శంకర్ రెడ్డి పేర్కొన్నారు. వేలంపాటలో పోటాపోటీగా జరిగిన తీరు ఎంతో ఉత్కంఠను నెలకొల్పిందని చివరకు లడ్డు తనకు సొంతం కావడం సంతోషాలతో కరంగా ఉందని ఆయన అన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో 11 రోజులపాటు నిత్య పూజలు అందుకున్న బాలాపూర్ లడ్డుకు ఎంతో మహిమ ఉందని అందుకే దీని సొంతం చేసుకున్నందుకు పోటీ పడతారని గణనాధుని లడ్డును నరేంద్ర మోడీకి అందజేస్తానని పేర్కొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



రాజేంద్రనగర్ **(నేటి శుభోదయ):** తెలంగాణా విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి, బాబురావు ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఎగరవేయడం జరిగింది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం అలాగే విష్వకర్మ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ అంబెడ్కర్ చౌరస్తాలో పండ్లు పంపని చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై, శ్రీధర్. మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ, కోరని సదానందం, ఎస్ విటల్, కీర్తి, శ్రీను, ఓవైసీ మోర్చా అధ్యక్షుడు మల్లేష్ చారి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు తొండుపల్లి మల్లేష్ పవన్ రాజ్,శ్రీనివాస్ రెడ్డి, ఈ,వేణుగోపాల్ కవిత, రమాదేవి, రాజ్ పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చౌరస్తా టీఎన్జీవోస్ కాలనీ నవరాత్రులు పూర్తి




**(నేటి శుభోదయ):** గణపతి చౌరస్తా టీఎన్జీవోస్ కాలనీ నవరాత్రులు పూర్తిచేసుకుని నిమజ్జనం కొరకు ట్యాంక్ బండ్ కు బయలుదేరి ముందు లడ్డు వేలం వేయడం జరిగింది లడ్డువేలం పాట లో అత్యధిక సంఖ్యలో సభ్యులు పాల్గొని ఆఖరికి సారంగా రవికుమార్ 85000 రూపాయలకు శాలువా చిత్రారెడ్డి 20000 రూపాయలకు పాడినారు అనంతరం ఊరేగింపుగా కాలనీవాసులు అందరూ కలిపి ట్యాంక్ బండ్కు వెళ్ళటం జరిగింది

## మైలార్ దేవ్ పల్లి లో బిఆర్ఎస్ పార్టీ నేతల రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలు



రాజేంద్రనగర్**(నేటి శుభోదయ):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి చౌరస్తాలోని శివాజీ విగ్రహం ముందు తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నేతలు పాలాభిషేకం చేశారు. బాబుల్ రెడ్డి నగర్ మాజీ కౌన్సిలర్ ఎస్,వెంకటేశ్ కురుమ,డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్ లు మాట్లాడుతూ..... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వందలాది మంది యువతి యువకులు ప్రాణ త్యాగాలు చేస్తే ఏర్పడింది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని వారన్నారు. ఎందరో ఆత్మ బలిదానాలు చేస్తే ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు తెలంగాణను వ్యతిరేకించిన విద్రోహులు రాజ్యమేలుతున్నారని వారు మండిపడ్డారు. ఎంతో చరిత్ర కలిగిన సయుద తెలంగాణ పోరాటంలో మేధావులు విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేస్తే ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో చోటు లేదని వారు స్పష్టం చేశారు. కొంతమంది స్వార్థపరుల రాజకీయాలకు టిఆర్ఎస్ పార్టీని అడ్డుపెట్టుకొని గెలిచి ఇప్పుడు ప్రస్తుత అధికార పార్టీలో చేరడం దుర్మార్గమని వారు అన్నారు. జిల్లా సీనియర్ నాయకులు మంచర్ల చిరంజీవి, సోమ శ్రీనివాస్ గుప్తా,నోముల రాము యాదవ్, జగదీష్, ఇంకా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి మనుషుల మహోన్నత పోరాటం కమ్యూనిస్టుల పై కుట్రతోనే ఆపరేషన్ పోలో తెలంగాణ ఊసెత్తే అర్హత బీజేపీకి లేదు త్యాగధనుల వారసత్వాన్ని కొనసాగిస్తాం సాయుధపోరాట వార్షికోత్సవసభలో బాగం




ఖమ్మం**(నేటి శుభోదయ):** ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించతగిన మట్టి మనుషుల మహెరీన్నతపోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సైనిక చర్యవలన నిజాం రాజ్యం తెలంగాణాలో విలీనం కాలేదని, ఆపరేషన్ పోలో కమ్యూనిస్టుల పై కుట్రతోనే జరిగిందని ఆయన ఆరోపించారు. సాయుధపోరాట 76వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను బాగం హేమంతరావు అవిష్కరించగా, పార్టీపతాకాన్ని పోటుప్రసాద్ ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం పైన పతాకాన్ని సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు తాటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక గిరిప్రసాద్భవన్లో పోటు ప్రసాద్ అధ్యక్షతనజరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ నిజాం



పాలనలో అరాచకం రాజ్యమేలిందని, ఒక పక్క నిజాం సైన్యాలు, మరోపక్క జమిందారీ, జగీర్దారి గుండాలు దారుణాలకు పాల్పడేవారన్నారు. భూమి, ఆస్తిపై హక్కు నైజాం కు, వారి పాలకులకు మాత్రమే ఉండేదన్నారు. అప్పటికే ఆంధ్రమహాసభ నేతృత్వంలో గ్రామ సంఘాలు ఏర్పాటు చేసి ప్రజల్ని చైతన్య వంతం చేసి ప్రజలకు రక్షణగా నిలబడుతున్న సమయం దేశంకు స్వాతంత్ర్యం వచ్చినా నిజాం స్వతంత్రుడుగా ప్రకటించుకొని ఆజాద్ హైదరాబాదుగా కొనసాగదానినికి నిర్ణయించుకున్నాడని హేమంతరావు తెలిపారు. ఈ సమయంలో భారత కమ్యూనిస్టుపార్టీ 1947 సెప్టెంబర్ 11వ తేదీన సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చిందన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో నాలుగున్నరవేల మంది బలి అయ్యారని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరింగదని 3 వేల గ్రామాలు విముక్తి అయ్యాయన్నారు. నిజాం స్వాతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకున్నా నోరు మెదపని ప్రభుత్వం కమ్యూనిస్టుల దాటికి నిలువలేక నిజాం సైన్యం తోక ముడిచిన సమయంలో నిజాం, అప్పటి నెహ్రూ ప్రభుత్వం కలిసి ఒక అవగాహనతో కమ్యూనిస్టు వ్యతిరేక కుట్రకు పాల్పడాయని ఆయన తెలిపారు. నిజాం రాజ్యస్థానే కమ్యూనిస్టుల రాజ్యం ఏర్పడుతుందని భావించి ఆపరేషన్ పోలో నిర్వహించారని హేమంతరావు తెలిపారు. ఆపరేషన్ పోలోలో నిజాం సైన్యానికి చెందిన ఒక్కరు కూడా మరణించలేదని, పటేల్ సైన్యాలు జనరల్ చౌదరి నాయకత్వంలో కమ్యూనిస్టులనే హతమార్చాయన్నారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే నిజాం ఆజాద్ హైదరాబాదు పేరిట ఇప్పటికీ ప్రత్యేక దేశంగా కొనసాగేదని, దేశంలో విలీనం లేదు, ఇప్పటి ప్రత్యేక రాష్ట్రం ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. భూమి సమస్య తెలంగాణ పోరాటం తరువాత ఎజెండమీదకు వచ్చిందని రాజకీయపార్టీల నినాదంగా మారి భూ సంస్కరణలకు అంకురార్పణ జరిగిందన్నారు. వేశ, భాషా, సంస్కృతిలో తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మార్పుతెచిందని, ప్రశ్నించే తత్వాన్ని ఇప్పటికీ సజీవంగా నిలిపిందన్నారు. నిజాం రాజుకు రాజభరణం ఇచ్చి సరహంతకుడు ఖాసీ రజ్వీని పాకిస్తాన్కు ప్రత్యే విమానంలో సాగనంపిన నెహ్రూ ప్రభుత్వం నిజాంకు అనుకూలమా, వ్యతిరేకమా ప్రజలు ఆలోచించుకోవాలని హేమంతరావు తెలిపారు. తెలంగాణ ఊసెత్తే అర్హత బీజేపీకి లేదని స్వాతంత్ర్య పోరాటంలోను తెలంగాణ సాయుధ పోరాటంలోను కనీస పాత్రలేని బీజేపీ చరిత్రను వక్రీకరించి మతం రంగు పులిమి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నదని హేమంతరావు ఆరోపించారు. నెహ్రూ సైన్యాలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సైనిక చర్యకు పాల్పిడితే నిజాం, హిందు, జమీందారులు, జాగీర్దాలకు వ్యతిరేకంగా ముస్లింలు సహా సామాన్యజనం పోరాడితే ఇందులో మత పోరాటం ఎక్కడుందని హేమంతరావు ప్రశ్నించారు. సాయుధపోరాట వారసత్వం, తెలంగాణ విలీనం రెండు కమ్యూనిస్టులవేనని నాటి త్యాగధనుల వారసత్వాన్ని



కొనసాగిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణాలకు ప్రజలపక్షాన పునరంకితమవుతామని హేమంతరావు తెలిపారు. ఈ సభలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముజల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి అతాదేవి, కొండపర్తిగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

### జెండా ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు

ఖమ్మం**(నేటి శుభోదయ):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 ను ఎలా నిర్వహించుకోవాలనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయనే ఈ రోజును కొందరు వీలిన ఇంకొందరు విమోచన దినోత్సవం అని సంబోదిస్తున్నారని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అందుకే ఈ శుభ దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలియజేశారు. నాటి నిజాం నవాబుల రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలు 1948 సెప్టెంబర్ 17 విముక్తి పొందారని, నేడు కెసీఆర్ అనే నయా నిజాం నుండి తెలంగాణ ప్రజలు విముక్తి పొందారని తెలిపారు. నిత్యం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ఫరిడ విల్లుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని హామీలు అమలయ్యేలా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆరు గ్యారెంటిలో రెండు గ్యారంటీ లను ప్రారంభించి చరిత్ర సృటించింది అని అన్నారు. ఆడ బిడ్డలకు తొలి ప్రాధన్యతగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు.చివరి వరసలో పేదలకు కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎన్నడూ లేనంతగా మున్నేరు పరివాహక ప్రాంతంలో



వరదలు సంభవిస్తే జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కంటి మీద కునుకు లేకుండా అధికారులను వెంట తిప్పుకుంటూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుకోవడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా మున్నెటి పరిసర ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. అనుకోని ఉపద్రవం సంభవిస్తే అండగా ఉండాల్సింది పోయి ప్రతిపక్ష నేతలు లేని పోని ఆరోపణలు చేసి పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయాలని చూసారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం అని అది ఎవరి చేతను అప్రతిష్ఠ పాలు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూడటమే తమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్,మాజి MLC బాలసాని లక్ష్మీనారాయణ,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వర్లు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐయన్టీయూసీ, సేవాదళ్, మైనారిటీ,ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయ చెన్నారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్,కులు దర్జి గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,ఏలూరి రవికుమార్,నగ ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల సంపటం నరసింహరావు, కమతం రామక్రిష్ణ,దివ్య, ప్రతిభారెడ్డి, కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్,మహమూద్, బండి నాగేశ్వరరాలక్ష్మణ్,సంపటం నరసింహరావు, కమతం రామక్రిష్ణ,దివ్య, ప్రతిభారెడ్డి, కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్,మహమూద్, బండి నాగేశ్వరరావు, గౌడ్, షేక్ అబ్దుల్ రహమాన్, జహీర్ భాయ్, రజి భాయ్, గడ్డం వెంకకందుల వీరబాబు,వై,శ్రీశైలం, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి, వీరయ్య టయ్య, బడేమియా,నుకారపు వేంకటేశ్వర్లు, దోన్వాన్ వెంకటరావు, అలి , గుడిపూడి వేంకటేశ్వర్లు, జానీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కరుణ ప్రేమ పంచేదే దైవ సన్నిధి గ్రామస్తులకు నిత్యావసర వస్తువులు వృద్ధులకు చీరలు పంపిణీ దైవజనులు ఏసురత్నం

# కరుణామయుని సన్నిధి చాలా గొప్పది



వి.ఆర్.పురం,ప్రతినిధిచింతూరుడివిజన్(నేటిశుభోదయ) సెప్టెంబర్17:-కరుణామయుని,సన్నిధి చాలా గొప్పది.కరుణ,ప్రేమ పంచేదే దైవ సన్నిధని దైవజ్ఞులని,ఏసురత్నం స్పష్టంచేశారు.




మంగళవారం,అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని వరరామచంద్రాపురం, మండలం




బి.సి,కాలనీలోని త్రియేక దేవార్చనాలయం,సన్నిధిలో సుమారు 150 కుటుంబాలకు,ఎం.పి.పి.కారం లక్ష్మీ,వడ్డిగూడెం,సర్పంచ్ సోడి నర్సమ్మ,రేఖపల్లి,సర్పంచ్ పూనెం సరోజినీ,చేతుల మీదుగా నిత్యావసర సరుకులు,వృద్ధులకు చీరలు,పంపిణీచేశారు. ఈసందర్భంగా, ప్రజాప్రతినిధులను,పుష్పగుచ్ఛాం అందించి,ఘంగా సన్మానించారు.





ఈసందర్భంగా,ఎం.పి.పి,కారం లక్ష్మీ,మాట్లాడుతూ వయస్సులో




చిన్నవాడైనా సహాయం చేయడంలో గొప్ప గుణవంతుడని ఆమె అన్నారు. గత రెండు నెలలుగావరదలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద బాధితులకు అండగా ఉండి తమ వంతు సాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారని ఆమె తెలిపారు.ఈసందర్భంగా చర్చి పాస్టర్ మాట్లాడుతూ మా కళ్ళముందే వరదలతో అనేక ఇబ్బందులకు పడుతున్న వారిని చూసామని వారికి ఎంతో కొంత సహాయంగా నిత్యవసరసరుకులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. దేవుడి కృప మాయందు




ఉన్నంతవరకు ఎప్పుడు ప్రజలకు అండగా నిలుస్తామని తెలియజేశారు.మీఅందరి ఆశీస్సులుఉంటే ముమ్ముందు ఎన్నో సేవాకార్యక్రమాలు చేసేందుకు శ్రీకారం,చూడతానని అన్నారు.దైవ సన్నిధిలో అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్,ఎం.పి.పి. ముత్యాల భవాని,సి.పి.ఎం,పార్టీ సీనియర్ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ,సర్పంచ్ వెట్టి లక్ష్మి,రామవరం సర్పంచ్ కారం బుచ్చమ్మ,సి.పి.ఎం,పార్టీ మండలకార్యదర్శి సోయం చిన్న బాబు,చిన్నమట్టపల్లి,ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్ కుమార్,శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, వైఎస్సార్ నాయకులు బొడ్డు సత్యనారాయణ,మోడెం నరేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు





రాథోడ్(**నేటి శుభోదయ**): బోనకల్ : తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆధ్వర్యంలో మంగళవారం మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ విశాజ్ఞాచారి అధ్యక్షతన విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఊరేగింపుగా విశ్వకర్మ చిత్రపటంతో వారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు రావట్ల వెంకటాచారి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది.రావుట్ల వెంకట చారి,గుగ్గిళ్ళ మాధవాచారి దంపతుల పీటల మీద కూర్చోగా మండల పురోహితులు మేడిపల్లి రామకోట చారి, వజ్రాల రాధాకృష్ణమాచారి విశ్వకర్మ భగవాన్ కి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం నకు ముఖ్య అతిదులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణచారి,జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసచారి, మండల గౌరవ అధ్యక్షులు సంఘ సీనియర్ సభ్యులు కొండపర్తి వీరభద్రచారి, రెండవ మండల గౌరవ అధ్యక్షులు చిట్యాల రాజయ్యాచారి, మండల సహాయ కార్యదర్శి రావుట్ల లక్ష్మీనారాయణ చారి, రెండవ మండల సహాయ కార్యదర్శి చిట్టోజు కృష్ణమాచారి, మండల ప్రచార కార్యదర్శి బంగారు. అప్పలచారి, మండల కోశాధికారి నంచర్ల బ్రహ్మం (చంటి ) మండల కమిటీ సభ్యులు చిట్టున్నోజు. సతీష్, బంగారు. రామాచారి, నాగేశ్వరచారి, తాటికొండ పుల్లాచారి, కోటేశ్వరాచారి, వెలది రామాచారి, తాటికొండ వెంకటేశ్వర్లు చారి, రావుట్ల బ్రహ్మాచారి, పంతంగి భద్రయ్యాచారి, ఉల్లి లక్ష్మీనారాయణచారి, మోడేపల్లి శ్రేనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాలు



రాథోడ్(**నేటి శుభోదయ**): బోనకల్ మండల పరిధిలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిజాం పాలన నుండి తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా విముక్తి పొంది, స్వేచ్ఛ పాలన దిశగా తెలంగాణ ఏర్పడి, భారతదేశంలో అంతర్భాగమైన సెప్టెంబర్ 17,రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం లో అన్నిశెట్టి పున్నం చందర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, వెంకట కరణ శాస్త్రి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పూలమాలవేసి, తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులకునివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గూగులోత్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు మీసేవ కోటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, వైఎస్ఆర్సిపి మౌలాలి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్కూల్ పిల్లలు పాల్గొనారు.

## విశ్వకర్మ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవం



ఖమ్మం(**నేటి శుభోదయ**): ఖమ్మం పట్టణము బీసీ కాలనీ లో 58 వ డివిజన్ విశ్వకర్మ ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బైపాస్ రోడ్డునుచి బీసీ కాలనీ లోని విశ్వకర్మ జండా వరకూ విశ్వకర్మ భక్తి గీతలతోను కోలాట నృత్యాలతో భగవాన్



విశ్వకర్మ శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఐక్యవేదిక అధ్యక్షులు కందుకూరి శంకర్ చారి విశ్వకర్మ జండా ఆవిష్కరించారు. సంఘసభ్యుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ పూజా కార్యక్రమం. విశ్వకర్మ మహా హెరీమాన్ని ఘనంగా నిర్వహించారు విశ్వకర్మ పురోహితులు శ్రీ రామగిరి దామోదరచారి గారు పురోహితులుగా వ్యావహరించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మహాన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి. కన్నె కంటి



కృష్ణాచారి గారు గౌరవ అధ్యక్షులు, విరండి విశ్వనాథ చారి , కోశాధికారి. మడుపు శ్రీనివాస చారి గారు ఉపాధ్యక్షులు. పాలకి వెంకటాచారి గారు సహాయ కార్యదర్శి . కన్నెకంటి శంకర్ గౌరవ సలహాదారులు పాలడుగు నాగేశ్వర రావు గౌరవ సలహాదారులు సరికొండ వెంకటేశ్వర్లు మాజీ అధ్యక్షులు కన్నె కంటి రామాచారి మాజీ అధ్యక్షులు కందుకూరి వెంకటేశ్వర్లు మాజీ ప్రధాన కార్యదర్శి. సోమ నాగరాజు కుమార్ వాలా బోయిన వెంకటేశ్వర్లు . కొప్పుల చంద్రశేఖర్ గారు బోడ వీరన్న మరియు స్థానిక 58వ డివిజన్ విశ్వకర్మ కుటుంబాలు మరియు బీసీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న కార్తిక్ రెడ్డి



రాజేంద్రనగర్ (**నేటి శుభోదయ**): నిత్య పూజలు అందుకున్న గణనాధుని గంగమ్మ ఒడిలోకి చేర్చే సమయం ముగిసింది. వాడవడ ల్లోనెలకొల్పిన గణనాధులను శోభాయాత్ర నిర్వహిస్తూ నడుమ గంగమ్మ ఒడిలోకి తరలించారు.మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో ఏర్పాటుచేసినభారీ గణనాధుని మంగళవారం భారీ శోభాయాత్ర నడుమ నిమజ్జనానికి తరలించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తనయుడు పి,కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శోభయాత్ర ప్రారంభానికి ముందు నిర్వహించిన పాల్గొన్న కార్తీక్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్యాండ్ మేళాలు డీజే సౌండ్ల మధ్య యువతీ యువకుల నృత్యాలు, కోలాటాలు చేస్తూ శోభాయాత్రను నిమజ్జన ప్రాంతానికి తరలించారు. బాబుల్ రెడ్డి నగర్ మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ, డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కేం రఘు యాదవ్,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా,వినాయక మండపం సభ్యులు స్థానిక ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా శోభయాత్రను కొనసాగించారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ముత్తారం మండల (**నేటి శుభోదయ**): ముత్తారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సభ్యులు బసవత్తుల రమేష్ చారి, అలువోజు రవీందర్ చారి, అలువోజు మహేందర్ చారి, అలువోజు సుధాకర్ చారి, రామగిరి సంతోషం చారి,కాశివోజ్జుల శ్రీనివాస్, కాశివోజ్జుల తిరుపతి, కాశివోజ్జుల మల్లయ్య, అలువోజు సంపత్, రాజు, వెంకటేష్, శ్రీనివాస్,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవంతో చెలగాటమాడుతున్నారు

ఖమ్మం(**నేటి శుభోదయ**): ప్రతినిధితెలంగాణ తల్లిని అవమానించేలా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖమ్మం నగర పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా వ్యతిరేకిస్తు... తెలంగాణ తల్లికి పాలాభిషేకం...రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారు.. ఇప్పుడు వాళ్లే దేవతలంటూ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు.. ఢిల్లీ పెద్దలు మెప్పు కోసమే తెలంగాణ సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం.. తెలంగాణ ఆత్మగౌరవంతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాలతో రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ ను వ్యతిరేకరిస్తూ.. ఖమ్మం నగరంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు.. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుతో మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాలతో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు గారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తూ... తెలంగాణ తల్లి విగ్రహం ఎదురుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు గారు మాట్లాడుతూ: ఢిల్లీ పెద్దల మెప్పుకోసం రేవంత్ రెడ్డి గారు పాకులాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరానికి ప్రతికగా నిర్మించిన తెలంగాణ సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మండి పడ్డారు. వందలాది తెలంగాణ బిడ్డల బలిదానాలకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకుల విగ్రహాలను సచివాలయం వేదికగా తెలంగాణ తల్లిని అవహేళన చేస్తూ... ప్రజా వ్యతిరేకత ఉన్నప్పటికీ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని



ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వంను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నిర్ణయాలు కొనసాగుతున్నాయని, నాడు తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇవ్వని రేవంత్ రెడ్డి గారు.. నాడు ఉద్యమకారులపై తుపాకిని ఎక్కిపెట్టిన సంఘటనను గుర్తు చేశారు. అధికారం చేతిలో ఉంది కదా అని కాంగ్రెస్ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసినప్పటికీ, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు చెప్పినట్టు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్ కి తరలించడం ఖాయమని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలి జై తెలంగాణ నినాదాలతో నాయకులు, కార్యకర్తలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు గుండాల కృష్ణ, మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, బి.రెడ్డి నాగచంద్రారెడ్డి, కార్పొరేటర్లు మోతరపు శ్రావణి సుధాకర్, కూరాకుల వల్లరాజు, దండా జ్యోతి రెడ్డి, మాటేటి అరుణ నాగేశ్వరరావు, తోట ఉమారాణి వీరభద్రం, మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్, ఉద్యమకారులు శేషు, బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, గొల్లపూడి హరి, నగర ప్రచార కార్యదర్శి షకీన, ఊబ్బలపల్లి నిరోషా, అబ్బాస్,21వ డివిజన్ ఇన్ చార్జి ఉస్మాన్, మాటేటి రామారావు, పొదిల నాగరాజు, మందడపు కృష్ణారావు, గోగుల వీరయ్య, గంద్రు రవి, తుమ్మలపల్లి కోటి, ఆవుల లక్ష్మీనారాయణ, మొర్రిమేకల కోటయ్య, దానయ్య, పారా ఉదయ్, మాటేటి కిరణ్, ఎస్.టి సెల్ నగర అధ్యక్షుడు సురేష్, 10వ డివిజన్ అధ్యక్షుడు పాషా,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ముజాహిద్, తోడేటి లింగరాజు, ఎస్సీ సెల్ నాయకులు ఎచ్చు ప్రసాద్, అరెంపుల వీరభద్రం, నెమలి కిషోర్, మాతంగి అనిల్, కోడి రెక్కల ఫ్రాన్సిస్, వీరేందర్ గౌడ్, చంద్రకాని శ్రీనివాస్, చిలుమూరు కోటి, సత్యనారాయణ రెడ్డి, పెద్ద మల్లేశం, రాజు, మల్లేశం, చెన్నబోయిన ఉదయ్, నన్నే పోయిన సురేష్, సూత్రాల శ్రీనివాస్, తంగెళ్లపల్లి శ్రీను, నన్నే, ఉపేందర్, నరాల సాయి, కూచిపూడి కిషోర్, వెంకట్, తిరుమల్, విజయ్ భవాని ,నాగరాజు, కెసిఆర్ టవర్స్ శివ, శైలజ, నగేష్, మాధవి, రామారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17, జాతీయ సమైక్యత దినోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పిర్జాదిగూడ (**నేటి శుభోదయ**): ప్రతినిధి నరేష్: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్



సీనియర్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు



కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు అనంతరం రాష్ట్ర సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుకు నిరసనగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణ తల్లిని అవమానించైనా సరే.. ఢిల్లీ బాస్‌లు, సోనియా మెప్పు పొందాలనే ఆతృత కనిపిస్తున్నదని మండిపడ్డారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలైన బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం, తెలంగాణ అమరుల స్ఫూర్తికి ప్రతీక అయిన అమరజ్యోతి కట్టడం మధ్య లో తెలంగాణకు సంబంధమే లేని ఓ పార్టీకి చెందిన రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం శోచనీయమని విచారం వ్యక్తంచేశారు. కేవలం తన ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునేందుకు తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టరని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగుమనోరంజన్ రెడ్డి, జావేద్ ఖాన్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, యసారం శ్రీనివాస్, శంకర్ రావు, మల్లం వెంకటేష్ గౌడ్, జోగిరెడ్డి, జోసెఫ్ రెడ్డి పార్టీ నాయకులి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్.జి-3, జి.ఎం

పెద్దపల్లి జిల్లా (**నేటి శుభోదయ**): కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి 30 వరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని మంగళ వారం జి.ఎం కార్యలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛత ప్రతిజ్ఞ తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్ధతులలో రికార్డులను బద్రపరచడం, తదితర అంశాల పై కార్యక్రమం నిర్వచించడం జరుగు తుందని, స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమములో సెప్టెంబర్ 16 నుండి 30 సెప్టెంబర్ తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేది వరకు గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు మరియు తరువాత ఫోటోలను తీయడం వాటి రికార్డ్స్ బద్రపరచాలని వారు సూచించారు. స్వచ్ఛత కార్యక్రమం జరిగినప్పుడే కాకుండా ఎల్లపుడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల



నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జి.ఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, డిజిఎం ఐఈడి కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం అధికారులు జనార్ధన రెడ్డి, బి.వి.సత్యనారయణ, సివిల్ డివై.ఎస్.ఈ.రాజేంద్ర ప్రసాద్, ఐలయ్య, షబ్బిరుద్దీన్ తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. అత్తాపూర్ మణికంఠ భక్త సమాజం వినాయకుడి లడ్డును 3.75 లక్షలకు సొంతం చేసుకున్న మిద్దెల హర్షిత్ రెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ లో గల అత్తాపూర్ మణికంఠ భక్త సమాజం వినాయకుడి లడ్డును 3.75 లక్షలకు మిద్దెల హర్షిత్ రెడ్డి, ఆవరం, శివ రెడ్డిలు స్వామివారి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో చాలామంది ముందుకు వచ్చారు. అట్టహాసంగా జరిగింది.ఈ లడ్డును అత్తాపూర్ గ్రామ నివాసులైన మిద్దెల హర్షిత్ రెడ్డి మరియు ఆవరం శివ రెడ్డి వేలం పాటలో 3 లక్షల 75 వేలకు గెలుచుకున్నారు.

## మణికొండ అల్కాపూరి కాలనీ లో విషాదం


### అల్కాపూరి టౌన్ షిఫ్ గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాట లో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ శ్యామ్ ప్రసాద్ ఆకస్మిక మరణం.

### 15 లక్షల వరకు లడ్డు వేలం పాట పాడిన శ్యామ్.



గండిపేట ప్రతినిధి(**నేటి శుభోదయ**): గణనాథుడి వేలంపాటలో పాల్గొన్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఆకస్మిక మృతి తీవ్ర విషాదం నింపింది వివరాల్లోకి వెళితే మణికొండ అల్కాపూరి టౌన్ షిఫ్ గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం నిర్వహించారు.అదే ప్రాంతానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్యామ్ లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలంపాటలో 15లక్షలకు గణనాధుని లడ్డును తన స్నేహితుడు లడ్డును సొంతం చేసుకున్నడు.శ్యామ్ స్నేహితుడిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి లడ్డును సమర్పించారు. సంతోషంలో వినాయక మండపం ముందు డీజే డాన్సులు నిర్వహిస్తుండగా శ్యామ్ డాన్స్ లో పాల్గొన్నాడు. అనంతరం ఇంటికి వెళ్లే క్రమంలో శ్యామ్ గుండె నొప్పి వచ్చి పడిపోయాడు. తన స్నేహితుడు లడ్డు కైవసం చేసుకున్న తన స్నేహితుడి ముందు తీన్ మార్ స్టేప్పులు వేసిన శ్యామ్. ఇంటికి వెళ్లే సరికి కుప్పకూలిన శామ్ మృతి.

## పత్తి కుంటలో జరుగుతున్న వినాయక నిమజ్జనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శశాంక్, డీసీపీ శ్రీనివాస్ లు



రాజేంద్రనగర్ (**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ రాజేంద్రనగర్ డిసిపి చింతామణి శ్రీనివాస్ లు నిమజ్జన కార్యక్రమాన్ని అలాగే నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను సందర్శించారు. ఎక్కడ ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా జిహెచ్ఎంసి తోపాటు అన్ని శాఖల అధికారులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తిలకవించేందుకు వచ్చే ప్రజలకు కావలసిన వస్తువులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా ఎక్కడ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా చూసుకునే బాధ్యత అధికారులపైనే ఉందని కలెక్టర్ శశాంక్ అలాగే డీసీపీ శ్రీనివాస్ లు అధికారులను ఆదేశించారు. ఆర్డీవో వెంకట్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, సీఐ కాస్ట్రో, ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు నారగూడెం మల్లారెడ్డి,వై,శ్రీధర్ సత్యనారాయణ, మల్లేష్,జగన్, మణికంఠ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుడి లడ్డూకి రికార్డు స్థాయి ధర



హైదరాబాద్, **(నేటి శుభోదయ):** వినాయక నిమజ్జనం జరిగే మంగళవారం రంగారెడ్డి జిల్లాలో గణేశుని లడ్డూ వేలం పాటలు పెద్ద ఎత్తున జరిగాయి. బండ్లగూడ జాగీరు పరిధిలోని రిచ్ మాండ్ విల్లాలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డూ వేలం మిగిలిన వాటికన్నా హైలైట్ గా నిలచింది. పోటాపోటాగా సాగిన వేలం పాటలో రూ. 1.87 కోట్లకు లడ్డూని రిచ్ మాండ్ విల్లా వాసులే తమ సొంతం చేసుకున్నారు. గతంలో కూడా ఈ లడ్డూని విల్లా వాసులే 1.26 కోట్ల రూపాయలకు సొంతం చేసుకున్నారు.

## అత్తాపూర్ మణికంఠ భక్త సమాజం వినాయకుడి లడ్డును 3.75 లక్షలకు సొంతం చేసుకున్న మిద్దెల హర్షిత్ రెడ్డి



రాజేంద్రనగర్**(నేటి శుభోదయ):** సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ లో గల అత్తాపూర్ మణికంఠ భక్త సమాజం వినాయకుడి లడ్డును 3.75 లక్షలకు మిద్దెల హర్షిత్ రెడ్డి, ఆవరం, శివ రెడ్డిలు స్వామివారి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో చాలామంది ముందుకు వచ్చారు. అట్టహాసంగా జరిగింది. ఈ లడ్డును అత్తాపూర్ గ్రామ నివాసులైన మిద్దెల హర్షిత్ రెడ్డి మరియు ఆవరం శివ రెడ్డి వేలం పాటలో 3 లక్షల 75 వేలకు గెలుచుకున్నారు.

## ఘనంగా జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు



పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. జిల్లా వేడుకలను పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ సమీపంలో గల పరేడ్ గ్రౌండ్స్ లో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలు పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలు ఉత్తర్వులను ఉద్యోగులు పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో కూడా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

## నార్సింగి చౌరస్థలో చిక్కరి భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



గండిపేట**(నేటి శుభోదయ):** భారతీయ జనతా పార్టీ నార్సింగి మున్సిపాలిటీ చిక్కిరి బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలనివారన్నారు. రజాకారులకు వత్తాసు పలుకుతూ గతంలో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ ఏనాడు విమోచన దినాన్ని అధికారికంగా జరిపించలేదని విమర్శించారు. ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొరల కృష్ణ,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రావులకొల్లు బాబురావు,రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి భోగి గణేష్,రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్ రెడ్డి,నార్సింగి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దారుగుపల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గోవిందిగారి శివరాజ్,ఓబిసి మోర్చా అధ్యక్షులు సొంటి చంద్ర శేఖర్ అప్ప,సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ మరమ్మత్తులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం

### ఆర్థిక సాయం అందించిన మల్యాల రమేష్



ముత్తారం మండల **(నేటి శుభోదయ):** ముత్తారం కాసర్లగడ్డలోనీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద దుర్గామాత కమిటీ సభ్యులు పావు గుంట భూమిని కొనుగోలు చేసి 2023 లో గుడికి విరాళంగా అందజేశారు. భక్త ఆంజనేయ స్వామి దర్శనానికి భక్తులు రాకపోకలు పెరిగాయని గమనించిన కమిటీ సభ్యులు గుడి ముందు ఉన్న ఆవరణలో రేకులు వేశారు. ఈ నిర్మాణానికి 35000 రూపాయలు ఖర్చు రాగా ఇట్టి విషయం మల్యాల బ్యాండ్ రమేష్. సన్నాఫ్ రాజయ్యకు విషయం తెలవగా పెద్దమనసుతో అతని వంతుగా పదివేల రూపాయలు దాతగా ముందుకు వచ్చి దుర్గామాత కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుము ప్రశాంత్, పేయ్యల సాయికిరణ్, దొంగ రజినీకాంత్ , ఉప్పుల అనిల్ తేజ, బర్ల కుమార్, కాసగోని చందు, కొండీల రమేష్, కలవేనా వెంకీ, జక్కుల విష్ణు, దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 17,ప్రజా పాలన దినోత్సవం....




తెలుగు దినపత్రిక పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఆకుల రాజు. **(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా మంథని కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం రోజున మంథని ఆర్డీవో హనుమా నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి ,తెలంగాణ సాయుద రైతంగా పోరాటం లో అమరులైన వీరులకు జోహార్లు, రాచరిక కోటపై ప్రజాస్వామ్య బావుటా ఎగిరిన సందర్భంగా సెప్టెంబర్ 17ను ఇక నుండి ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకోవటం జరుగుతున్నదని ఆర్డీవో హనుమా నాయక్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏంపిడివో అల్లం పూర్ణచందర్ రావు, సుపారీడెంట్ సురేష్, ఐకెపి -ఏపీయం పద్మ, ఈజీస్ సిబ్బంది సిహెచ్ వేణుగోపాల్ లతో పాటు కార్యాలయం సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

# చంద్రబాబు వద్దకు వెళితే నిన్ను కనబడకుండా చేస్తాం'

### బాలీవుడ్ సినీ నటి కాదంబరి జెత్వానీ ఇష్యూతో తెర మీదకు వచ్చిన ముగ్గురు ఐపీఎస్ అధికారులు -కాంతిరాణా తాతా.. విశాల్ గున్ని.. పీ ఎస్ ఆర్ ఆంజనేయుల దందాలు లీలలు మామూలుగా లేవు.



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** వీరి వివాదాస్పద వైఖరి ఎంత తీవ్రంగా ఉంటుందన్న విషయాన్ని తెలిపే పలు ఉదంతాలు ఇప్పటికే బయటకు వచ్చాయి. బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ ఆ జాబితాలోకి చేరారు. గత ప్రభుత్వ హయాంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని.. సీరియస్ వార్నింగ్ గురించి ప్రెస్ మీట్ పెట్టి మరీ వివరించారు. ఉద్యోగుల పట్ల నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాలపై పోరాడిన దానికి ఫలితంగా తనకు ఎదురైన బెదిరింపులు.. పోలీసు అధికారులు తనను టార్గెట్ చేసిన వైనాన్ని వివరించటం ఇప్పుడు సంచలనంగా మారింది. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన.. సినీ నటి కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేస్తున్న వైనాన్ని తమ సంఘం సమర్థిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు వ్యక్తిగతంగా ఎదురైన పరిస్థితిని సూర్యనారాయణ వివరించారు. 'ఉద్యోగుల పీఎస్ సొమ్మును గత ప్రభుత్వం ఇష్టానుసారం డ్రా చేసేస్తుందని గవర్నర్ కు కంప్లైంట్ చేశా. దాంతో నన్ను టార్గెట్ చేశారు. దొంగ కేసులు బనాయించారు. సుప్రీంకోర్టు మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి రంగంలోకి దిగారు. సీఎస్.. డీజీపీలతో కలిసి కోర్టులో వాదించేలా రూ.25 లక్షలు ఖర్చు చేశారు" అని పేర్కొన్నారు. అంతేకాదు. ఈ ఇష్యూ తర్వాతి దశల్లో మరింత దారుణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఈ కేసుల్లో బెయిల్ వచ్చిన తర్వాత పటమట పోలీస్ స్టేషన్ కు నన్ను పిలిపించారన్న సూర్యనారాయణ అప్పట్లో ఏం జరిగిందన్న విషయాన్ని ఆయన మాటల్లోనే చదివితే.. "ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని నన్ను పిలిపించారు. అప్పటి నిఘా చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడించారు. చంద్రబాబు వద్దకు వెళితే నిన్ను కనబడకుండా చేస్తాం" అంటూ సూటిగా వార్నింగ్ ఇచ్చారంటూ అప్పట్లో చోటు చేసుకున్న పరిణామాలను రివీల్ చేశారు. సూర్యనారాయణ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

## ప్రత్తి రైతుల విషయంలో ప్రభుత్వం తీరు ఎలా ఉంటుందో చూడాలి

### పత్తి అప్పుడు 14 వేలు ఇప్పుడు 8వేలు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** నేడు తెలుగు రాష్ట్రాలలో రైతులు ఎక్కువగా సాగు చేసే వాణిజ్య పంటలలో ప్రత్తి పంట ఒకటి. కర్నూలులోని ఆదోని, పరిసర ప్రాంతాలలో ప్రత్తి పంటను ఎక్కువగా సాగు చేస్తారు. మూడేళ్ల క్రితం వేసవికాలంలో క్వింటా ప్రత్తి ధర 14000 రూపాయలకు పెరగగా ఆ తర్వాత రోజుల్లో క్వింటా 8000 రూపాయలకు తగ్గి ప్రస్తుతం అదే ధర కొనసాగుతోంది. వాస్తవానికి ఇతర పంటలతో పోల్చి చూస్తే ప్రత్తి పంట సాగుకు ఖర్చు ఎక్కువ అవుతుంది. అదే సమయంలో నాసిరకం విత్తనాల వల్ల, ఊరూ పేరు తెలియని కంపెనీల విత్తనాల వల్ల నష్టపోతున్న రైతులు సైతం ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారని కామెంట్లు వ్యక్తమవుతున్నాయి. గులాబీ రంగు పురుగు వల్ల ప్రత్తి రైతులకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లుతోంది. ఎన్ని మందులు పిచికారీ చేసినా ప్రయోజనం లేకుండా పోతుందని కొంతమంది రైతులు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేస్తున్నారు. ఈ ఏడాది భారీ వర్షాల వల్ల ప్రత్తి పంటలో నష్టాలు వచ్చిన రైతులు ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు. ఆ రైతులను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందనే చర్చ కూడా సోషల్ మీడియా వేదికగా జరుగుతోంది. ప్రత్తి రైతుల ఆవేదన అంతాఇంతా కాదని సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాలు వ్యక్తమవుతూ ఉండటం గమనార్హం. ప్రత్తి రైతులకు మేలు జరిగేలా అటు టీడీపీ, ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏవైనా చర్యలు చేపడతాయేమో చూడాలి. ప్రత్తి పంట సాంగు అంతకంతకూ పెరిగేలా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చర్యలు చేపట్టడంతో పాటు మార్కెట్ లోకి నాసిరకం విత్తనాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. గతంతో పోల్చి చూస్తే కూలీల రేట్లు సైతం భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం వైపు నుంచి పూర్తిస్థాయిలో సపోర్ట్ లేకపోతే రైతులకు ఇబ్బందులు తప్పవనే కామెంట్లు వ్యక్తమవుతూ ఉండటం గమనార్హం. ప్రత్తి రైతుల విషయంలో ప్రభుత్వం తీరు ఎలా ఉంటుందో చూడాలి.

## లక్ష నలభై వేలు పలికిన లంభోదరును లడ్డు





కేశంపేట్**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో శ్రీ మల్లికార్జున అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లంబోదరుని లడ్డు 1లక్ష 40 వేలు పలికింది. ఈలడ్డును గ్రామానికి చెందిన భక్తుడు చాకలి చిన్న యాదయ్య వేలంపాటలో దక్కించుకున్నాడు. రెండవ లడ్డును మరో భక్తుడు రైతు దన్నె శంకర్ 40 వేలకు కైవసం చేసుకున్నాడు. లంబోధరుని లడ్డూలను కైవసం చేసుకున్న రైతులను శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలలతో సన్మానించి డోలు వాయిద్యాలతో ఇంటి వద్దకు సాగనంపారు. ఈసందర్భంగా దన్నె చెన్నమ్మ శంకర్ దంపతులు అన్నప్రసాదాల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు,మహిళలు, భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ పోలీసు కస్టడీ

### మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో రెండు రోజులపాటు కొనసాగిన పోలీసుల విచారణ



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు నందిగం సురేష్ ను మంగళగిరి న్యాయస్థానంలో హాజరు పరిచిన పోలీసులు అనంతరం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు నందిగం సురేష్ మరి కొద్ది సేపట్లో గుంటూరు జిల్లా జైలుకు తరలింపు మంగళగిరి బైపాస్ లోని టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి కేసుకు సంబంధించి ఈనెల 5వ తేదీన అరెస్ట్ అయిన నందిగం సురేష్ రెండు వారాలపాటు రిమాండ్ విధించిన న్యాయస్థానం ఈనెల 19వ తేదీతో ముగియనున్న జ్యుడీషియల్ రిమాండ్.

## అంతా ఆయనే చేశారు..


### ముంబై నటి కేసులో కీలక మలుపు..




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఇంటెలిజెన్స్ డీజీ సూత్రధారి! ముంబై నటి జెత్వానీ కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఇంటెలిజెన్స్ డీజీ పీ ఎస్ ఆర్ ఆంజనేయులు చెబితేనే ఇదంతా చేశామని డీసీపీ విశాల్ గున్నీ చెప్పారు. విశాఖకు బదిలీ చేసినా కేసు పూర్తి చేస్తేనే రిలీవ్ ఆర్డర్ ఇస్తానని డీజీ ఒత్తిడి చేసినట్లు వాంగ్మూలంలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి సీనియర్ జర్నలిస్టు అంకబాబు 5 లక్షల విరాళం

### సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు విరాళం అందించిన సీనియర్ జర్నలిస్టు అంకబాబు. సీనియర్ జర్నలిస్టు అంకబాబు కామెంట్స్...



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** సామాజిక బాధ్యతగా సీఎం సహాయ నిధికి విరాళం అందించాను.. ఇది ఓ జర్నలిస్టుగా నాబాధ్యత..విపత్తుసమయంలో రాజకీయాలు చేయడం మంచిది కాదు .. విపత్తు సమయంలో ఏడుపదుల వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చొరవ, సమయస్ఫూర్తి అద్భుతం.. కలెక్టరేట్ లో 9 రోజులపాటు బస్సులోనే ఉంటూ అధికారులను చంద్రబాబు పరుగులు పెట్టించారు.. వరదలో చిక్కుకుపోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నహస్తం అందించారు.. వరద బాధితులకు ఆహారం, నీరు, పాలు అందించారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పాలన దక్షత వరద బాధితులను విపత్తు నుండి గట్టెక్కించింది. నేను 40 ఏళ్లుగా విజయవాడలో జర్నలిస్టుగా పని చేశాను ఎపుడు ఇలాంటి విపత్తు చూడలేదు.. దేశంలో ఏ నాయకుడు బాబు గారి మాదిరిగా విపత్తుల సమయం లో ఇలా స్పందించిన దాఖలాలు లేవు.. విపత్తు చూసి నేను చలించిపోయాను. నా కుమార్తె లక్ష్మి, కుమారుడు రంజిత్ లు అమెరికా లో ఉద్యోగాల్లో ఉన్నారు.. వాళ్ల ప్రోత్సాహంతోనే ఐదు లక్షల విరాళం ఇచ్చాను..

## నకిలీ భారత పాస్‌పోర్టును ఉపయోగించి రష్యాకు వెళ్లిన బంగ్లాదేశ్ వ్యక్తి అరెస్ట్





విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** నకిలీ భారతీయ పాస్‌పోర్ట్‌తో ప్రయాణించినందుకు రష్యాలోని మాస్కో నుండి బహిష్కరించబడిన 39 ఏళ్ల బంగ్లాదేశ్ వ్యక్తిని ముంబై విమానాశ్రయంలో సోమవారం అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ బప్పి దాస్ నారాయణ్ చంద్ర దాస్ అనే వ్యక్తిని రష్యా అధికారులు పట్టుకున్నారు. మాస్కోలో అతని పేరు మీద హోటల్ బుకింగ్ లేదని అడిగినప్పుడు, ఆయన సమాధానాలు చెప్పలేకపోయారు. దాంతో అతన్ని రష్యా నుండి పంపించేశారు. నకిలీ పత్రాలతో భారతీయ పాస్‌పోర్ట్‌ను తయారు చేసి రష్యా వెళ్ళాడు.

## ఉరివేసుకుని ఏఆర్ కానిస్టేబుల్ అనుమానాస్పద ఘటన



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): బొట్ట నూకరాజు 39 సిటీ ఏఆర్ కానిస్టేబుల్ భార్య కూడా ఏఆర్ కానిస్టేబుల్ పద్మావతి గా విధులు ప్రస్తుతం గోపాలపట్నం రైల్వే స్టేషన్ రోడ్డులో నివాసం ఉంటున్నారు కేజీహెచ్ వైద్యులు కానిస్టేబుల్ ఆత్మహత్యయత్నం పై అనుమానం వ్యక్తం మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ నుండి కేర్ హాస్పిటల్ కి తరలించిన పోలీసు బద్రత..

## తుమ్మల క్యాంపు కార్యాలయంలో, ప్రజా పాలన దినోత్సవం



ఖమ్మం**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాని ఆవిష్కరించిన ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునకొల్లు నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్,జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ , సాదు రమేష్ రెడ్డి , నగర అధ్యక్షులు జావేద్ , కొత్త సీతారాములు , కమర్తపు మురళి , మలీదు వెంకటేశ్వర్లు , నాగాండ్ల దీపక్ చౌదరి , షేక్ హుస్సేన్, మందడపు మనోహర్, గజ్జల వెంకన్న, అబ్దుల్ రహమాన్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ గారు, సయ్యద్ ఖాద్రి, దొడ్డ ప్రసాద్, బొజడ్ల సత్యనారాయణ, దొబ్బల సౌజన్య, పద్మజా రెడ్డి , ప్రతిభ రెడ్డి ,బిక్కసాని స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు..

## అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబానికి

### ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్.,



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** స్టీల్ ప్లాంట్ లో డిప్యూటేషన్ పై హెూంగార్డు గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన పైలా అప్పలనాయుడు కుటుంబానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ మరియు ఇతర నగదు మొత్తం రూ. 4,15,815/- నగదు చెక్ లను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్., వారు మృతి చెందిన హెూమ్ గార్డ్ భార్య కుమారి కి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జిల్లా ఎస్పీ వారు మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ లో డిప్యూటేషన్ లో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు అప్పలనాయుడు కు సంతాపాన్ని తెలియజేసి, ఆయన భార్య కుమారి ని ఓదార్చి భరోసా కల్పించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా లేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ ఎం.దేవప్రసాద్, ఏ.ఓ బి.శారద పాల్గొన్నారు.

# విశాఖ నగరంలో సంచలన రేపిన హత్య

### వారం రోజుల్లో నగరంలో మూడు హత్యలు హత్యలు హత్యాయత్నలు



### కిడ్నప్లు,అత్యాచారలకు అడ్డగా మారుతున్న విశాఖ.

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** మృతుడు భరణిక రాము(35) సినిమా తరహాలో వేటాడి వెంటాడి హతమార్చిన నిందితులు గత రౌడీ షీటర్ ఖాసీం హత్య తరహాలో వన్ టౌన్ లో బృటల్ మర్డర్ మృతుడు శరీరం పై 18 కత్తి పోట్లు వినాయకుడు ఉరిగింపులో పక్క స్కేచ్ పాతకక్షలు అక్రమ సంబంధం నేపద్యంలో మృతుడును హత్య చేసినట్లు సమాచారం అర్ధరాత్రి వరకు మద్యం మత్తులో వినాయకుడి ఊరేగింపుల్లో అనేక ఘటనలు వారం రోజుల్లో నగరంలో మూడు హత్యలు హత్యలు హత్యాయత్నలు,కిడ్నప్లు,అత్యాచారలకు అడ్డగా మారుతున్న విశాఖ.

# ముఖ్య అతిధిగా విచ్చేసిన కడవల నాయుడు

### బొంతు కనకరాజు శ్రీమతి సాయి శివ జ్యోతి మరియు కుమారులు మణికళ్యాణ్, మణిదీప్ వారి కుటుంబ సభ్యుల అధ్యర్యంలో



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** గాజువాక : పెద్ద గంట్యాడ పెద్ద కోరాడ గ్రామంలో శెట్టి బలిజ వీధిలో శ్రీ సిద్ధి వినాయక అనుపు మహోత్సవం సందర్భంగా శ్రీ పెంటమాంబ హరిహర కోలాటం గ్రూప్ చక్కగా నృత్య ప్రదర్శన లతో చక్కగా ఊరేగింపు కార్యక్రమం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శ్రీ బొంతు కనకరాజు,ప్రధాన కార్యదర్శి చిట్టి బోయిన అప్పలస్వామి గౌరవ అధ్యక్షులు కేత తాతరావు, ముఖ్య అతిధిగా విచ్చేసిన కడవల నాయుడు, గెద్దాడ రమేష్, ఇల్లా కోటీశ్వరరావు, బత్తిన రమణ, జి శివ, సిహెచ్ రమణ, సతీష్, గోవిందా, సిహెచ్ ప్రసాద్, కళ్యాణ్, మణిదీప్, తరుణ్, సాయి, హుస్సేన్, ప్రణీత్, ప్రసాదు, అందులో భాగంగా పాల్గొని ఈ యొక్క అనుపు కార్యక్రమం చక్కగా జరిపించారు.

# అక్టోబర్ 1 వరకు కూల్చివేతలు చేపట్టవద్దన్న సుప్రీం



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** దేశవ్యాప్తంగా బుల్డోజర్ యాక్షన్‌పై సుప్రీంకోర్టు స్టే. అక్టోబర్ 1 వరకు కూల్చివేతలు చేపట్టవద్దన్న సుప్రీం. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు బుల్డోజర్ చర్యలు చేపట్టవద్దని ఆదేశం. ఈ ఉత్తర్వులు రైల్వేలైన్లు, జలవనరులు, ఫుట్‌పాత్, రోడ్ల విస్తరణకు వర్తించవని సుప్రీంకోర్టు వెల్లడించింది.

# నూతన మద్యం విధానం పై మంత్రి కొల్లు రవీంద్ర కామెంట్స్



### మద్యం విధానంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది

విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఐదుగురు మంత్రులం ఈ సబ్ కమిటీలో ఉన్నాం: మంత్రి కొల్లు రవీంద్ర గత ప్రభుత్వం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ను నాశనం చేసింది: మంత్రి కొల్లు రవీంద్ర గత ప్రభుత్వం రేట్లు విచ్చలవిడిగా పెంచేశారు: మంత్రి కొల్లు రవీంద్ర జె బ్రాండ్ పేరుతో.. అంతా వాళ్ల జేబుల్లోకి వెళ్లింది: మంత్రి కొల్లు రవీంద్ర నాసిరకం బ్రాండ్లతో చాలా మంది అనారోగ్యం పాలై చనిపోయారు: మంత్రి కొల్లు రవీంద్ర ఈ నేపథ్యంలో కొత్త మద్యం పాలసీని మా ప్రభుత్వం తీసుకొచ్చింది: మంత్రి కొల్లు రవీంద్రసరసమైన ధరలకు.. నాణ్యమైన లిక్కర్ ను అమ్మాలని నిర్ణయించాం: మంత్రి కొల్లు రవీంద్ర

# ఏపీకి మూడు రోజుల పాటు వర్ష సూచన..



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆగ్నేయదిశగా కొనసాగుతున్న వాయుగుండం.. ఏపీకి మూడు రోజుల పాటు వర్ష సూచన.. నేడు, రేపు, ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వానలు..పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడే అవకాశం.. గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్.


# ప్రభుత్వానికి 100 రోజులు



### రేపు ఎన్డీఏ శాసనసభా పక్ష భేటీ

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశం రేపు గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్లో జరగనుంది. ఈ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు - రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి హాజరయ్యే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అవుతున్న నేపథ్యం లో చేపట్టాల్సినకార్యక్రమాలు,లోటుపాట్లపై చర్చించనున్నారు. ఈ నెల 20 నుంచి 26 వరకు ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి తమ పాలనను ప్రజలకు వివరించడం పై ఆలోచన చేస్తున్నారు.

# వంటనూనెల ధరలు పెంచొద్దు.. సరిపడా నిల్వలున్నాయి



ఇంటర్నెట్ డెస్క్: వంట నూనెల పై దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా పెంచింది. దీంతో, దిగుమతులు తగ్గి దేశీయ మార్కెట్లలో వంట నూనె ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే.. ఈ పరిస్థితిని అదనుగా తీసుకుని వంట నూనెల ధరలు పెంచొద్దని సంబంధిత సంస్థలకు కేంద్రం సూచించింది. తక్కువ సుంకానికి ఇప్పటికే దిగుమతి చేసుకున్న వంట నూనెల నిల్వలు సరిపడా మొత్తంలో ఉన్నాయని తెలిపింది. దాదాపు 30లక్షల టన్నుల స్టాక్ ఉందని, 45-50 రోజులకు అవి సరిపోతాయని.. ఈ నేపథ్యంలో ధరల పెంచొద్దని ఆహార మంత్రిత్వశాఖ పేర్కొంది. చౌక దిగుమతుల కారణంగా దేశీయంగా నూనె గింజల ధరలు పడిపోతున్న నేపథ్యంలో స్థానిక రైతులకు ప్రయోజనం కల్పించేందుకు కేంద్రం ఇటీవల వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. ముడి పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ నూనెపై ఇప్పటివరకు ఎలాంటి దిగుమతి సుంకం లేదు. తాజాగా దీన్ని 20 శాతానికి పెంచింది. రిఫైన్డ్ పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ నూనెపై దిగుమతి సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. వీటికి అగ్రికల్చర్ సెస్ అదనంగా వర్తిస్తుంది. దీంతో ధరలు పెరుగుతాయన్న వాదనలు వినిపిస్తోన్న వేళ సంబంధిత పరిశ్రమ వర్గాలతో సమావేశమైన అధికారులు ఈమేరకు సూచనలు చేశారు.

# రక్తహీనతతో బాధపడుతున్న వారికి బలమైన పోషకాహారం అందించాలి

### ఎం.పి.పి.కారం లక్ష్మీ సర్పంచ్ పూనెం సరోజిని





వి.ఆర్.పురం,ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ)



సెప్టెంబర్ 17:-రక్తహీనతతో బాధపడుతున్న వారికి,బలమైన పోషకాహారం అందించాలని ఎం. పి.పి.కారం లక్ష్మీ,సర్పంచ్ పూనెం సరోజిని, స్పష్టంచేశారు.మంగళవారం మండలంలోని,వి.ఆర్.పురం హై స్కూల్ నందు,రేఖపల్లిగ్రామంలో కస్తూరి బాయ్,మినీ గురుకులం, అంగన్వాడి సెంటర్లు,వివిధ పాఠశాలల్లో నుల్లి పురుగుల సంహారక మందులు మింగించామని వారు అన్నారు.మండలంలో ఈ కార్యక్రమం విజయవంతానికి,వైద్య ఆరోగ్య శాఖ అన్నీ ఏర్పాట్లు చేశారని వివరించారు.విద్యార్థులు వ్యాధులు బారిన పడకుండా ఉండాలని, విద్యార్థులు చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని వారికి బలమైన పోషకాహారం అందించాలని,వారు సూచించారు. అప్పుడు విద్యార్థులు చదువులపట్ల,శ్రద్ధచూపిస్తారని విద్యార్థులను, ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి.ముత్యాల భవాని, రామవరం,సర్పంచ్ కారం బుచ్చమ్మ,పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి లక్ష్మి, వి.ఆర్.పురం సర్పంచ్ సోడి నరసమ్మ,సి.పి.ఎం, జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సోడి మల్లయ్య, వీర్ల నాగేశ్వరావు, సి.హెచ్. సుబ్బారావు,ప్రకాష్ రావు, రేఖపల్లి వార్డ్ నెంబర్ కృష్ణవేణి, వి ఆర్ పురం హై స్కూల్ హెచ్.ఎం, బాబురావు, మినీ గురుకులం సిబ్బంది, కస్తూరిబాయ్ సిబ్బంది, అంగన్వాడి సెంటర్స్ సిబ్బంది, ఏ.ఎన్.ఎం,లు ఆశా వర్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి టౌన్ పి.ఎస్ గంజాయి కేసులో

### ముద్దాయి కి 20 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.2,00,000/- జరిమానా విధించిన 10 వ అదనపు జిల్లా కోర్టు, అనకాపల్లి.

### ముద్దాయి : కిల్లో కృష్ణారావు, వయసు 32 సం., లు, తండ్రి కామేశ్వరరావు, పెదబయలు గ్రామం మరియు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా .



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** అనకాపల్లి టౌన్ పోలీస్ వారికి రాబడిన సమాచారం మేరకు ఎస్సై బి.సతీష్ మరియు వారి సిబ్బంది తో ఉదయం 08.30 గంటలకు అనకాపల్లి, నేషనల్ హైవే 16, జై భేరి షోరూం, బైపాస్ రోడ్డు పక్కన ఆగి ఉన్న అనుమానస్పద మహేంద్ర జీపును తనిఖీ చేయగా అందులో 16 మూటలలో 620 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ ఉండగా అనకాపల్లి టౌన్ పోలీసులు మధ్యవర్తులు సమక్షంలో గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తులో 23.10.2021 న నిందితుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేసి అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ ఎల్.భాస్కరరావు న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసును జిల్లా ఎస్పీ వారి ఆధ్వర్యంలో విచారణ జరపడం అయినది. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత 10వ అదనపు జిల్లా కోర్టు, అనకాపల్లి న్యాయమూర్తి శ్రీమతి నందనవనం శ్రీవిద్య ముద్దాయి అయిన కిల్లో కృష్ణారావు కు 20 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.2,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పి.పి వద్దాది వెంకట్రావు గారు వారి వాదనలు సమర్థిస్తూ గౌరవ అనకాపల్లి 10వ అదనపు జిల్లా కోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఐపీఎస్., వారు దర్యాప్తు అధికారి ఎస్.హెచ్.ఓ., అనకాపల్లి టౌన్ పి.ఎస్ ఎల్.భాస్కరరావు ని వాదనలు వినిపించిన పీ.పీ వద్దాది వెంకటరావు వారిని, అనకాపల్లి టౌన్ పోలీస్ సిబ్బంది మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

# ఎన్.సి.డి సర్వే ను నాణ్యతతో పకడ్బందీగా నిర్వహించాలి....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆర్.బీ.ఎస్.కే డీ.ఈ.ఐ.సి కేంద్రం త్వరలో ప్రారంభించేలా చర్యలు

### ఎన్.సి.డి.సర్వే, ఆర్.బీ.ఎస్.కే, ఇమ్యునైజేషన్ అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**(నేటి శుభోదయ):** జిల్లాలో ఎన్.సి.డి సర్వే ను నాణ్యతతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.సి.డి.సర్వే, ఆర్.బీ.ఎస్.కే, ఇమ్యునైజేషన్ అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఎన్.సి.డి సర్వే ను నాణ్యతతో పకడ్బందీగా నిర్వహించాలని, డీఎం షుగర్, హెచ్.టి బీపి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించి అవసరమైన వారికి మందులు సరిగ్గా పంపిణీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఆర్.బీ.ఎస్.కే సంబంధించి మంజూరైన డీ.ఈ.ఐ.సి కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన రిన్నోవేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి డీ.ఈ.ఐ.సి కేంద్రం త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పుట్టిన పిల్లల్లో వచ్చే వైకల్యం, గుండె జబ్బులు మొదలగు సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో సార్వత్రిక టీకా కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి టీకాను 100% సంబంధిత వ్యక్తులకు వేయాలని, టీకా కార్యక్రమాలు పూర్తిస్థాయిలో జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజమౌళి, ఎ.డి.హెచ్.పి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, ఎం.సి.హెచ్.ఐ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కిరణ్ , వైద్యులు డాక్టర్ శ్రీరాములు డాక్టర్ హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం ధీరుడు ఘన విజయం సాధిస్తుంది


### నా స్ఫూర్తి ప్రదాత, నా భగవంతుడు టి.సుబ్బరామిరెడ్డి

### సేవ, కళ, ఆధ్యాత్మిక, రాజకీయంతో పాటు అన్ని రంగాలలోనూ ఆయనకు ఆయనే సాటి

### టి ఎస్ ఆర్ 81వ జన్మదిన సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ):తనకు ఎన్నో విషయాలలో స్ఫూర్తి ప్రదాత టి.సుబ్బరామిరెడ్డి అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. టి.సుబ్బరామిరెడ్డి 81వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో ఆయనను బి.వి.రామ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, పూర్తి ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. తను భగవంతుడిని చూడలేదు.. కానీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న టి ఎస్ ఆర్ తనకు భగవంతుడితో సమానమని .. సుబ్బరామిరెడ్డి తో పాటు ఆయన సతీమణి ఇద్దరినీ కూడా పార్వతీ పరమేశ్వరులుగా తాను భావిస్తానని బి.వి.రామ్ అన్నారు. విశాఖ వాసులకు సుబ్బరామిరెడ్డి కళా పీఠం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి తాగునీటి కష్టాలు



తీర్చడంలో టి ఎస్ ఆర్ పాత్ర ఎవరూ మర్చిపోలేరు అన్నారు. వైద్యరంగంలోనూ టి ఎస్ ఆర్ మొబైల్ క్లినిక్ ఏర్పాటు చేసి ఏర్పాటు ప్రజల అనారోగ్య సమస్యలు తీర్చడంలో ముందున్నారన్నారు. సినీ రంగం, క్రీడారంగం ఇలా ఏ రంగం తీసుకున్నా సుబ్బరామిరెడ్డి పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. మరోవైపు మహాశివరాత్రి సందర్భంగా విశాఖ సాగర తీరంలో మహా శివలింగం ఏర్పాటు చేసి భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించడంలో ఆయనకు ఆయనే సాటి అని బి.వి.రామ్ అభివర్ణించారు. రాజ్యసభ సభ్యుడుగా ఎంతో హుందాగా వ్యవహరించిన సుబ్బరామిరెడ్డి మొత్తం రాజకీయ వ్యవస్థకే వన్నె తెచ్చారన్నారు. అందుకే అన్ని పార్టీల వారు ఆయనను స్ఫూర్తిగా తీసుకుంటారని అన్నారు. ఇక నుంచి ప్రతి ఏటా సుబ్బిరామిరెడ్డి జన్మదిన వేడుకలను తను తప్పకుండా నిర్వహిస్తానని ఈ సందర్భంగా రామ్ తెలిపారు.

### మన్యం ధీరుడు ఘన విజయం సాధిస్తుంది

మన్యం ధీరుడు ఘన విజయం సాధిస్తుందని టి.సుబ్బరామిరెడ్డి ఆకాంక్షించారు. ఆర్ వీ వీ సత్యనారాయణ రూపొందించిన మన్యం ధీరుడు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్ఆర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత కథతో నిర్మించిన మన్యం ధీరుడు చిత్రాన్ని అన్ని వర్గాల వారు ఆదరించాలన్నారు. టి ఎస్ ఆర్ జన్మదిన వేడుకల్లో డి.చంద్రశేఖర్ నాయుడు, టి.వసంత్ కుమార్, వి.సురేష్, పుట్ట శ్రీనివాస్ యాదవ్, బండి రాఘవరావు, ఎం.చంద్రశేఖర్, డి.రాజా నాయుడు అధిక సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## “మహిళా వైద్యుల భద్రత మీ బాధ్యత”..
## బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం..



**న్యూఢిల్లీ,:** కోల్‌కతా వైద్యురాలి ఘటనపై ఈ రోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ తీరుపై ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మహిళా వైద్యులకు రాత్రి షిఫ్టులు కేటాయించడాన్ని నిరాకరిస్తున్నామని ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ని సీజేఐ విమర్శించారు. వారికి భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానిది అని అన్నారు. కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో 31 ఏళ్ల వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన తర్వాత ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ తీసుకువచ్చింది. “మహిళలు పనిచేయని మీరు ఎలా చెప్పగలరు..రాత్రి వేళ్లలో మహిళా వైద్యులకు రాయితీ అక్కర్లేదు..అదే షిఫ్టులో పనిచేయడానికి మహిళలు సిద్ధంగా ఉన్నారు” అని బెంగాల్ ప్రభుత్వం తరుపున కేసు వాదిస్తున్న కపిల్ సిబల్‌ని ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసింది. “మిస్టర్ సిబల్ మీరు దీన్ని చూడాలి. దానికి సమాధానం మీరు తప్పనిసరిగా భద్రత ఇవ్వాలి. పశ్చిమ బెంగాల్ నోటిఫికేషన్ సరిచేయాలి. భద్రత కల్పించడం మీ డ్యూటీ. మహిళలు రాత్రి పూట పనిచేయలేరు అని మీరు చెప్పలేరు. పైలట్లు, ఆర్మీ మొదలైనవి రాత్రి కూడా పనిచేస్తున్నాయి. ” అని సీజేఐ అన్నారు. మహిళా వైద్యులు పరిస్థితి రాత్రిపూట పని చేయకపోవడం వారి కెరీర్‌కి విఘాతం కలిగిస్తుందని కోర్టు పేర్కొంది. ఆర్ జీ కర్ మెడికల్ కాలేజ్ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగడంతో, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు అలపన్ బంద్యోపాధ్యాయ మహిళా వైద్యుల భద్రతకు భరోసా ఇవ్వడానికి కొత్త చొరవను ప్రకటించారు. అన్ని మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల వద్ద ఉమెన్-ఫ్రెండ్లీ భద్రతా సిబ్బందిని మోహరిస్తామని చెప్పారు. వైద్య కళాశాలలు, ఆసుపత్రుల వద్ద స్థానిక పోలీసులతో నిత్యం రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.రాత్రి విధుల విషయంలో మహిళా వైద్యులు జంటగా పనిచేసే విధంగా షిఫ్ట్‌లు ఏర్పాటు చేయబడతాయని చెప్పారు.

## ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు ముందు
## హిందూ దేవాలయంపై ఖలిస్తాన్ల దాడి



**న్యూఢిల్లీ,:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ వారం అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. అంతకుముందే.. న్యూయార్క్‌లోని స్వామి నారాయణ్ ఆలయాన్ని ధ్వంసం చేశారు. అక్కడి గోడలపై భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు కూడా వ్రాయబడ్డాయి. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు ముందు ఇలాంటి చర్యలు చేపట్టడం ఒక మెసేజ్ గా పరిగణించబడుతుంది. ఆలయంలో విధ్వంసం వెనుక ఖలిస్తానీలే ఉండవచ్చని ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. ఈ దాడిపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమం జరగనున్న న్యూయార్క్ నగరంలో ఈ దాడి జరిగింది. ఈ ఈవెంట్ లాంగ్ ఐలాండ్‌లో జరగనుంది. ముఖ్యంగా దేవాలయాలపై దాడులు చేయడం, భారత వ్యతిరేక నినాదాలు రాయడం ఖలిస్తానీ శక్తులకు అలవాటు. లాంగ్ ఐలాండ్ ప్రాంతంలో కూడా చాలా చోట్ల భారత వ్యతిరేక పోస్టర్లు కనిపించాయని వర్గాలు చెబుతున్నాయి. అక్కడ నివసిస్తున్న భారతీయ సంతతికి చెందిన వారు కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. న్యూయార్క్‌లోని మెల్‌విల్లేలోని స్వామి నారాయణ్ ఆలయంలో సెప్టెంబర్ 15 రాత్రి ఈ దాడి జరిగింది. ఈ ప్రదేశం ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమ వేదిక నుండి 26 కిలోమీటర్ల దూరంలో ఉంది. సెప్టెంబర్ 22న ఇక్కడ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించనున్నారు. ఈ ఘటన భారత్-అమెరికా మధ్య సంబంధాలపై కూడా ఆందోళన రేకెత్తించింది. కెనడా, అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో ఖలిస్తానీ అంశాలు క్రియాశీలకంగా మారడంపై భారత్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు అమెరికాలో మరో ఘటన భారత ఏజెన్సీల అనుమానాలకు బలం చేకూర్చింది. ఈ ఏడాది అమెరికాలో హిందూ దేవాలయంపై దాడి జరగడం ఇది మూడోసారి. న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా చేస్తున్న అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలు కాపాడాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. దాడి జరగడం బాధాకరం అయినా శాంతిభద్రతలు కాపాడాలంటూ దేవస్థానం తరఫున ఓ ప్రకటన విడుదల చేశారు. ద్వేషం, అసహనానికి వ్యతిరేకంగా ఇది మా సమాధానం. ద్వేషపూరిత నినాదాలతో ఆలయంపై దాడి చేశారు. దురదృష్టవశాత్తు, అమెరికాలో ఒక ఆలయంపై ఇలా దాడి జరగడం ఇదే మొదటిసారి కాదు. ఇంతకు ముందు కూడా ఈ ఏడాది ఇలాంటి ఘటనలు మరో రెండు జరిగాయి. ఖలిస్తానీ గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు భారత ఏజెన్సీలు కుట్ర పన్నాయని అమెరికా ఆరోపించడం గమనార్హం. ఇది కూడా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను సృష్టించింది. భారతదేశం దానిని తిరస్కరించింది.

## ‘స్వచ్ఛత సేవ’ కార్యక్రమంలో పాల్గొన్న
## కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు..



**అమరావతి,:** స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళంలోని కెపిహెచ్బి కాలనీ లోని పార్క్ లో చెత్తను శుభ్రపరిచారు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రమగా ఉంటే మనసు కూడా పరిశుభ్రంగా ఉంటుంది. స్వచ్ఛ భారత్ ప్రోగ్రాం 10 సంవత్సరాలు క్రితం మోడీ గారు ప్రాంభించారు. శ్రీకాకుళం స్వచ్ఛభారత్ లో టాప్ 10 లో ఉంచాలని లక్ష్యం పెట్టుకోవాలి., అంత పెద్ద వరద వచ్చిన తరువాత 10 రోజుల్లో నార్మల్ స్థితికి తీసుకురావడం కేవలం నారా చంద్రబాబు వలనే అవుతుంది అని నిరూపించారని ఆయన అన్నారు. విజయవాడ వరదల్లో సామాన్యుడులా భరోసా ఇస్తూ తిరిగారు. ప్రభుత్వం ఇంత కష్టపడి చేస్తుంటే ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి. ప్రతిపక్షాలు ప్రజలకు బయభ్రాంతులకు గురిచేసి రాజకీయం చేస్తున్నాయి. ఎన్ని రాజకీయాలు చేసిన వాళ్ళ పప్పులు ఎక్కడ ఉడకడం లేదు. కాబట్టి సహించుకోలేకపోతున్నారు. ఎలక్షన్ రిజల్ట్ లో బుద్ది చెప్పినా.. వాళ్ళ స్టైల్ మార్చుకోకుండా ఇలా చేస్తే.. ఉన్న 11 ఎమ్మెల్యే లు ఉంటాయో లేదో డౌటే అని వ్యాఖ్యానించారు. టీడీపీ హయంలోనే ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వచ్చాయి. జగన్మోహన్ రెడ్డి చేసింది ఏమి ఉంది..? టీడీపీ తెచ్చిన కాలేజీలకు యన్టిఆర్ పేరూ ఉందని పేరును మార్చారు. కాలేజీల పట్ల, ఎడ్యుకేషన్ పట్ల దుర్మార్గంగా వ్యవహరించారు. పెద్దవాళ్ళకి ఫీజ్ రియంబర్స్మెంట్ రాకుండా విద్యార్థులకు, వాళ్ల తల్లిదండ్రులకు కాలేజీల చుట్టూ తిరిగేలా చేశారు. ఆ విషయాన్ని ఇప్పుడు మంత్రి లోకేష్ చక్కబెడుతున్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రాజకీయాలు చేసిన రాష్ట్రాన్ని ప్రగతి పదంలో తీసుకుపోతాం అని ఆయన తెలిపారు.

## బాలాపూర్ లడ్డూను ప్రధాని మోడీకి అందిస్తాం..



వేలంలో బాలపుర్గణేష్ లడ్డూలు రావడం చాలా సంతోషంగా ఉందని బీజేపీ నేత కొలను శంకర్ రెడ్డి అన్నారు. వేలంలో లభించిన లడ్డూను ప్రధాని నరేంద్ర మోడీకి బహూకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎలాగైనా లడ్డూను దక్కించుకోవాలని వేలంలో పాల్గొన్నానని తెలిపారు. అదృష్టవశాత్తూ 2024లో రూ.30,01,000లకు సొంతం చేసుకున్నట్లు కొలను శంకర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో 31వ సారి బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో కొలను శంకర్ రెడ్డి విజేతల జాబితాలో చేరారు. బాలాపూర్ లడ్డూను 2024లో రూ.30,01,000లకు కొలను శంకర్ రెడ్డి దక్కించుకోవడంతో వేలం పాట చరిత్రలో బాలాపూర్ లడ్డూ ఏడు రికార్డులను బద్దలు కొట్టింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, జెడ్పీ చైర్మన్ తీగల హరినాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాలాపూర్ లడ్డూ వేలం పోరుగా కొనసాగింది. వేలం రూ.1016తో ప్రారంభమైంది. 44 వసంతాల గణేష్ వార్షికోత్సవాల్లో భాగంగా గత 30 ఏళ్లుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాలాపూర్ గణేష్ లడ్డూ వేలానికి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితికి గడచిన 30 ఏళ్లలో లడ్డూ వెలం పాటలో 1,82,51,950 కోట్ల రూపాయలు ఉండగా, అందులో 1,58,07,970 కోట్ల రూపాయలతో బాలాపూర్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. కానీ గతేడాది 2023లో జరిగిన వేలంలో బాలాపూర్ గణేష్ లడ్డూను దక్కించుకున్న దాసరి దయానంద్ రెడ్డి రూ. 27 లక్షల నగదును గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డికి అందజేశారు. నగదు బహూకరించిన దాసరి దయానంద్ రెడ్డికి గణేష్ ఉత్సవ సమితి తరపున లక్ష రూపాయల విలువైన బంగారు గొలుసును అందజేశారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచి నిమజ్జన పూజలు ప్రారంభమయ్యాయి.

# సెప్టెంబర్ 17 విలీనం కాదు.. విమోచనమే..!



అధికార మదంతో పొగరెక్కిన నిజాం నవాబుకు దడపుట్టించారు. దోపిడికి కాలం చెల్లిపోతుందనే భయంతో.. అరాచకాలు సృష్టించిన గడీల పాలనకు చరమగీతం పాడారు. బారు ఫిరంగులు మోగినా, తుపాకీ తూటాల వర్షం కురిసినా ఎత్తిన జెండా దించలేదు. రవ్వంత స్ఫూర్తిని కూడా తగ్గనివ్వలేదు. బలిదానాలు చేసి మరీ సాయుధ పోరాటానికి ఊపిరిలూదారు. రజాకార్ల అకృత్యాలను మూకుమ్మడిగా ఎదుర్కొన్నారు. 1947 ఆగస్టు 15 బ్రిటిష్ పాలన అంతమై.. భారతదేశం స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంది. అయితే దేశం నడి మధ్యలో ఉన్న హైదరాబాద్ మాత్రం నిజాం పాలనలోనే ఉంది. హైదరాబాద్ సంస్థానం స్వేచ్ఛవాయువు పీల్చుకోవడానికి.. ఏడాదికి పైగా సమయం పట్టింది. వెళ్తూ.. వెళ్తూ.. బ్రిటిష్ వారు పెట్టిన మెలికే ఇందుకు కారణమైంది. సంస్థానాలు.. భారత యూనియన్‌లో ఇష్టమైతే కలవొచ్చు అని వారు చెప్పిన మాటే.. నిజాం రాజుకు అవకాశంగా మారింది. హైదరాబాద్ స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించుకున్నాడు ఏడో నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్. ఈ సమయంలోనే తన రాజ్యం చేయి జారిపోతుందనే ఆలోచనతో పాకిస్తాన్ సాయం కోరాడు. ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు. దీనిని సహించని.. భారత ప్రభుత్వం హైదరాబాద్‌ను భారత యూనియన్‌లో కలుపుకోవాలనుకుంది. అప్పటి కేంద్రం హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజ్యంపై పోలీస్ చర్యకు దిగాలని నిర్ణయించారు.

### జాతీయ జెండా ఎగురవేయాలని..

1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటికీ స్వేచ్ఛ వాయువు అందని.. నిజాం రాజ్యంలోని ప్రజలు.. కొన్ని గ్రామాల్లో జాతీయ జెండా ఎగరవేయాలని నిర్ణయించారు. వాటిని అణగదొక్కేందుకు నిజాం ప్రత్యేక సైన్యమైన ఖాసీం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వందల మంది వీరులు ప్రాణాలు కోల్పోయారు. 1947 సెప్టెంబర్ 2న వరంగల్ జిల్లాలోని పరకాలలో జాతీయ పతాకం ఎగురవేయలని నిర్ణయించారు. కానీ, వారిపై రజా కార్ల కాల్పులతో విరుచుకుపడ్డారు. ఈ ఘటనలో అక్కడ 22 మంది అమరులయ్యారు. ప్రస్తుత సిద్ధిపేట జిల్లాలోని వీర బైరాన్‌పల్లి యోధులు.. రజాకార్ల దురగతాలకు వ్యతిరేకంగా పోరు చేశారు. బైరాన్‌పల్లి గ్రామ రక్షకదళం.. రజాకార్లపై ఎదురొడ్డి ప్రతిదాడులు చేశారు. దీంతో వారిపై ప్రతికారం తీర్చుకునేందుకు సుమారు 12 వందల మంది రజాకార్లు గ్రామాన్ని చుట్టుముట్టారు. ఈ దాడిలో 25 మంది రజాకార్లు 118 మంది గ్రామస్తులు మృతి చెందారు. ఇలా స్వాతంత్ర్య భారతంలో కలిసి స్వేఛ్ఛా వాయువు పీల్చుకోవాలనుకున్న గ్రామాల్లో రజాకార్లు దాడులు చేసి హింసించేవారు.

### నిరంకుశానికి వ్యతిరేకంగా పోరాడి..

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆదిలాబాద్ అడవుల్లో ఆదివాసీల ఆత్మగౌరవం కోసం పోరాడిన కొమరం భీంను మట్టుబెట్టారు. అడవి బిడ్డలకు అండగా నిలిచి రజాకార్ల ఆగడాలను ఎదురొడ్డి పోరాడిన రాంజీ గోండును ఉరితీసారు. మహిళలపై జరుగుతున్న దాడులను ఎదిరించి రజాకార్లను తరిమి కొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ కుటుంబాన్ని కిరాతకంగా హింసించారు. తన పత్రికతో నిజాం నవాబుకు ముచ్చెమటలు పట్టించిన షోయబుల్లా ఖాన్‌ను పట్టపగలు హైదరాబాద్‌లో చేతులు నరికి చంపారు. ప్రజలను హింసిస్తున్న నిజాంపై బాంబు వేసిన విద్యార్థి నారాయణ పవార్‌కి ఉరిశిక్ష వేశారు. వరంగల్లో జాతీయ జెండా ఎగురవేసినందుకు మొగిలయ్యగౌడ్‌ను నరికి చంపారు. తమ కవిత్వం, పాటలతో ప్రజా ఉద్యమానికి ఊపిరిలూదిన దాశరథి, కాళోజీ లాంటి వాళ్లని జైలుపాలు చేశారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఈ వీరుల గాథలు నేటి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఈ పాలకులకు లేదా?

### సాయుధ పోరాటం ఎవరికోసమంటే?

అయితే కమ్యూనిస్టులలో కొందరు నిజాంకు వ్యతిరేకంగా కొంత ప్రయత్నించినా చివరకు నిజాంతో కుమ్మక్కై ప్రజలందరూ స్వాగతం పలికినా ‘ఆపరేషన్ పోలో’కు వ్యతిరేకంగా పనిచేసి చరిత్రహీనులుగా మిగిలిపోయారు. ఇక్కడ పెద్ద ప్రశ్న ఏంటంటే తెలంగాణ సాయుధ పోరాటం (1946-1951) వరకు జరిగితే 1948లో భారత్ ‘పోలీసు చర్య’కు నిజాం లొంగిపోయిన తర్వాత కూడా 1951 వరకు సాయుధ పోరాటం కొనసాగిందంటే కమ్యూనిస్టులు చెప్పుకునే సాయుధ పోరాటం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కానే కాదని స్పష్టమవుతుంది. భూస్వాముల పేరుతో ప్రజలను దోచుకోవడానికే కమ్యూనిస్టుల పోరాటం సాగిందన్నది చారిత్రక సత్యం.

### వివిధ సమాధానాలు ఉన్నప్పటికీ..

సెప్టెంబర్ 17ను ఏ విధంగా పరిగణించాలనే చర్చ మలిదశ తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న కాలంలో ప్రారంభమైంది. అంతముందు ఈ చర్చ అంతగా లేదు. అతివాద వామపక్ష భావవాదులు సెప్టెంబరు 17ను విద్రోహ దినంగా పరిగణించాలని వ్యాఖ్యానిస్తే, మితవాదులు దాన్ని విమోచన దినంగా పాటించాలనడం, మధ్యేయవాదులు దాన్ని విలీన దినంగా పరిగణించాలనడం జరుగుతుంది. ఈ విధంగా ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా సెప్టెంబర్ 17కు సమాధానాలు చెబుతున్నారు. కానీ నూటికి నూరు శాతం ఇది మనకు నిజాం నవాబ్ నుంచి వచ్చిన విమోచనమే. కాబట్టి మనం దీనిని విమోచన దినంగా పరిగణించాలి.

# చరిత్రలో రాయబడని గాథలెన్నో...!



“బ్రిటీష్ ఇండియాకు స్వతంత్రమొచ్చెనని ఈ గడ్డ పులకించినది. గాంధీ హత్య వార్త తెలుసుకుని బాపూ బాపూయని ఈ భూమి విలపించినది. కానీ మా భూమిపై జరుగుతున్న అకృత్యాలకు మీరెందుకు స్పందించడం లేదని ఎవ్వరినీ నిష్టూరమాడని కర్మభూమి ఇది”

విలీన దినమా, విద్రోహ దినమా, విమోచన దినమా

బ్రిటీష్ వారి నుంచి స్వాతంత్ర్యం పొందిన ఆగష్టు 15న దేశమంతా జాతీయ జెండాలు ఎగరేసి, దేశంకోసం పోరాడిన మహానీయుల్ని స్మరించుకుని నివాళులర్పించుకోవటం కనీస బాధ్యతగా భావించుకుంటాం. సెప్టెంబర్ 17 విలీన దినమా, విద్రోహ దినమా, విమోచన దినమా అని మేధావులు పడే తర్జన భర్జనలతో పాటు అసలు జరపాలా, జరపరాదా అనే మీమాంసలు సాగుతూండగానె ఆరోజు వల్లభాయ్ పటేల్ ఫోటోలతో జాతీయ జెండాలు ఎగరేయడంతో పాటు హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్లో విలీనమవటానికి, నిజాం తలొంచటానికి కారణం కేవలం పటేల్ చొరవ, ధైర్యం అనే విధంగా ప్రచారం జరిగిపోతోంది. ఇది అనాడు ఆయుధాలు చేతబట్టినవాళ్ల, ప్రాణాలను కోల్పోయిన వాళ్ల త్యాగాలను విస్మరించడమేనని నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలు జీవితం తర్వాత రహస్య జీవితం గడిపిన జైని మల్లయ్య గుప్త లాంటి ఎందరో ఉద్యమకారుల వేదన.

ఆ పోరాటం ఆధునిక వీర భారతం

ఆపరేషన్ పోలో 1948 సెప్టెంబర్ 13న ప్రారంభం కాకముందే తెలంగాణలో భూస్వామ్య చిహ్నాలయిన గడీలు కూల్చబడి మొండిగోడలతో శిథిల వ్యవస్థకు సాక్షులుగా మిగిలాయి. వేలాది గ్రామాలు విముక్తమయ్యాయి ఆయా గ్రామాల్లో ఎన్నికల ద్వారా కమిటీలు ఏర్పాడ్డాయి. ఆ కమిటీలతో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయి. జనగామ దేశ్‌ముఖ్ విసునూరి రామచంద్రారెడ్డికి చెందిన 40 వేల ఎకరాలతోపాటు వేలాది గ్రామాల్లో పేదలకు పంచిన భూమి షుమారు పది లక్షల ఎకరాలు. భూస్వామ్యం నుంచి నేరుగా సోషలిజానికి తీసుకువచ్చే క్రమంలో రైతులు జరిపిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటంగా భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధికక్కడంతో పాటు దేశ కమ్యూనిష్టు ఉద్యమచరిత్రలో స్వతంత్ర ప్రతిపత్తిగల ఉద్యమంగానూ నిలిచింది. శ్రమ దోపిడీ, వెట్టి చాకిరీ వంటి సామాజిక దురాచారాలపై సంఘటితమైన ప్రజల ఆవేదన ఉద్యమంలా మారింది. తెలంగాణ ప్రాంతంలో 1946-51 మధ్య జరిగిన ఉద్యమం గురించి కెనడాకు చెందిన రచయిత కాంట్‌వెల్‌స్మిత్ 1962లో ‘ది మీనింగ్ అండ్ ఎండ్ ఆఫ్ రిలీజియస్’ అనే పుస్తకంలో పేర్కొన్నారు. రష్యన్, పోలిష్, స్పానిష్ భాషల్లో ఈ పోరాటానికి సంబంధించి అనేక కథలు, కవిత్వాలు వచ్చాయి. వీటి ద్వారా ఆధునిక వీరభారతంగా పేర్కొనే తెలంగాణ సాయుధ పోరాటం అంతర్జాతీయంగా పొందిన గుర్తింపుని మనం అర్థం చేసుకోవచ్చు.

సాయుధ పోరాటం అలా మొదలై...

1948 సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటన తర్వాత కలకత్తాలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో వారి నాయకుడు రణదివే ఆలోచన మేరకు తెలంగాణలో కమ్యూనిష్టు పాలన కోసం సాయుధ పోరాటాన్ని కొనసాగించారు. శాంతి భద్రతల రక్షణ పేరుతో కమ్యూనిస్టు పార్టీని నిషేధించడమే కాక హోంమంత్రి పదవిలో ఉన్న వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌లో ఒక్క కమ్యూనిస్టు కూడా లేకుండా చేస్తానని ప్రకటించడంలో 18 నెలల పాటు అడవులనుంచే కమ్యూనిస్టులు ఉద్యమం సాగించారు. పగలు పోలీసు బృందాల గాలింపు చర్యలు, రాత్రుళ్ళు గెరిల్లా పద్ధతుల్లో కమ్యూనిస్టుల దాడుల మధ్య ప్రజాజీవనం కల్లోలమయింది. సరిగ్గా మూడేళ్ల తర్వాత 1951 సెప్టెంబర్‌లో కమ్యూనిస్టులు సాయుధ పంథాను వీడి ప్రజాసామ్య మార్గంలోకి రావటానికి ఒప్పుకోవడంతో అప్పటి వరకు కమ్యూనిస్టు పార్టీపై ఉన్న నిషేధాన్ని ప్రభుత్వం తొలగించింది. 1952లో జరిగిన ఎన్నికల్లో పోటీచేసిన కమ్యూనిస్టులు 14 స్థానాల్లో గెలిచారు. నల్గొండ పార్లమెంట్ నుంచి పోటీ చేసిన ఉద్యమ నాయకుడు రావి నారాయణ రెడ్డి నాటి ప్రధాని నెహ్రూ కన్న ఎక్కువ మెజారిటీ పొందడంతో నెహ్రూ చొరవతో అప్పటి పార్లమెంట్ భవనంలో తొలి అడుగు వేసిన ఘనత తెలంగాణ సాయుధ పోరాట నాయకుడికి దక్కింది.

ఆ మూడేళ్ల అకృత్యాలకు బాధ్యులెవరు?

ఇక్కడ ముఖ్యంగా చర్చించుకోవలసినది 1948 సెప్టెంబర్ 17న పోలీస్ చర్య పేరుతో జరిగిన సైనిక చర్య పూర్తయినా హైదరాబాద్ రాజ్యం కాలేదు. సైనిక పాలన మొదలై మూడేళ్ళ పాటు కొనసాగింది. నిజాం పాలన అనగానే గుర్తుకొచ్చే దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్లు, దొరల దుర్మార్గాలు ఆ వెంట ఖాసిం రజ్వీ అతడి సైన్యమైన రజాకార్లు వాళ్ళ పైశాచిక చేష్టలు చరిత్రలో లిఖించపడ్డాయి. కానీ ఆ విషాదాలకు, విశృంఖతలకు మించి యూనియన్ ప్రభుత్వం తన సైనిక పాలనలో నియమ నిబంధనలు, శాసనం చట్టం లాంటి విషయాలను పూర్తిగా మరచిపోయింది. సర్దార్ పటేల్ అభీష్టమైన కమ్యూనిస్టుల అణచివేత పేర ప్రజలపై మధ్యయుగాలను మరిపించే దౌర్జన్యాలకు, నీచాతినీచ కృత్యాలకు దిగిన వైనాన్ని నాజీలను మించేలా ఏర్పర్చిన కాన్సంట్రేషన్ క్యాంపులు, జరిపిన అత్యాచారాలు, చేసిన పిశాచకృత్యాలను వాటి గురించి తెలుసుకునీ కిమ్మనని స్వతంత్ర భారత ప్రజ, దేశ నేతల గురించి దాశరథి రంగాచార్య తన ‘జీవనయానం’ పుస్తకంలో ప్రస్తావించారు. అప్పటికే బలహీనపడ్డ నిజాం లొంగుబాటు గొప్పదనం పటేల్‌కి కట్టబెట్టేవారు ఆ మూడేళ్ళ కాలంలో జరిగిన అకృత్యాలకు బాధ్యులెవరో చెప్పాల్సి ఉంటుంది. అయినా దేశంలో ఆనాడున్న 560 సంస్థానాల గాటన తెలంగాణను కట్టడం అత్యంత అవివేకం, అవగాహన రాహిత్యం.

నూటపదహార్లు వెనుక చరిత్ర ఇదీ!

బ్రిటీష్ ఇండియా కరెన్సీ రూపాయి కాగా హైదరాబాద్ రాజ్య కరెన్సీగా ఉస్మానియా సిక్కా ఉండేది. 7 ఉస్మానియా సిక్కాలు 6 బ్రిటీష్ రూపాయలకు సమానం. పూజాది కార్యక్రమాల్లో బ్రాహ్మణుల కోరిక మేరకు వారికి దక్షిణగా హైదరాబాద్ ప్రాంతం వారు 116 ఉస్మానియా సిక్కాలు ఇచ్చేవారు. ఎందుకంటే అది బ్రిటిషిండియా కరెన్సీకి నూరు రూపాయలతో సమానమవుతుందని. ఇప్పుడు నిజాము లేదు. అతని ప్రభుత్వమూ, కరెన్సీ ఏవీ లేవు కానీ వందా, వేయి, లక్ష ఏదైనా చివర నూట పదహార్లు మాత్రం తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయమై ఉండిపోయింది. నూట పదహార్ల వెనకున్న కారణం తెలియకపోవడం తప్పేమికాదు. అసలు చరిత్ర తెలియకున్నా దోషమేమీ కాదు. కానీ చరిత్రను ఏమార్చాలనుకోవడం, అర్థసత్యాలను, అసత్యాలను చరిత్రగా ప్రచారం చేయడం దుర్మార్గం.

తెలంగాణ వీర గాథల్ని సగర్వంగా చాటుదాం


యుద్ధంలో ఫ్రాన్స్ కవులంతా చెల్లాచెదురుగా పారిపోతే దేశంలో నిలబడి ప్రజలకోసం గీతాలు రాసిన లూయి ఆరగాన్ గురించి ప్రపంచం గొప్పలు చెప్పుకుంటుంటే ఇక్కడ ఉద్యమంలో పాల్గొంటూనే ప్రజలకోసం, కలమెత్తిన, గళమెత్తిన కవులు దాశరథి సోదరులు, వట్టికోట ఆళ్వారుస్వామి, సురవరం ప్రతాపరెడ్డి, కాళోజి, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి లాంటి ఎందరో ప్రజాకవుల గురించి మనమెంత గొప్పగా చెప్పుకోవాలి? జారుచక్రవర్తిపై రష్యాలో నాడు తిరుగుబాటు చేసిన నాయకులు, ప్రజాకవులు, ప్రజలకు సరితూగగల తెలంగాణ సాయుధ పోరాట గాథల గురించి సెప్టెంబర్ 17న సగర్వంగా చాటుకుందాం.

# దేవరగట్టు కానివ్వద్దు



తెలంగాణ దేవరగట్టు కారాదు. కర్నూలు జిల్లాలో అదొక నమ్మకం. విజయదశమి రోజు రక్తం చిందేలా జనం ఒకరి తలలు ఒకరు పగులకొట్టుకుంటారు. ఆ రక్తం శివుడికి అభిషేకమవుతుందని, ఆ విధంగా తమకి పుణ్యలోకాలు సంప్రాప్తిస్తాయని వారి ఆశ. నమ్మకమూను. దాన్లో గెలుపోటములుండవు. ఏ ఆటకైనా, పాటకైనా, చివరికి ‘జల్లికట్టు’లోనైనా ఎద్దు మూపురం పట్టి ఆపగలిగిన యువకుడిని గెలిచినట్టు ప్రకటిస్తారు. దేవరగట్టులో ఆడే ‘దేవరకర్ర’ వీటన్నింటికీ భిన్నం. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్లు ఆడుతున్న ఆటను రాష్ట్ర ప్రజానీకం అనుమతిస్తే తెలంగాణ దేవరగట్టవుతుంది. ప్రజలు, ప్రజాసమస్యలు వెనక్కిపోయాయి. దీనికి పరాకాష్ట పీఏసీ (ప్రజాపద్దుల కమిటీ) పేర జరుగుతున్న లొల్లి. గోడదూకిన ‘పుంజు’ మెడలో వరమాల వేయడం సరైందా? కాదా? అని రేపు కోర్టులు తేలుస్తాయి. సాంప్రదాయాలకు భిన్నమైందా కాదా కూడా తెలుస్తుంది. 2023 డిసెంబరులో తగిలిన షాక్ నుండి తాను తేరుకునేలోగా పోగేసిన ఆ 38 మందిలో నుండి ఎవరూ గోడదూకకుండా చూసుకునేందుకు కేసీఆర్ అవలంభించిన తేలిక పద్ధతి - రేవంత్ సర్కార్ వారమని ఒకసారి, నెలరోజుల్లో పడిపోతుందని ఒకసారి చెప్తూ వచ్చారు. దానికి కారణం ‘గ్రాండ్ ఓల్డ్ పార్టీ’ (కాంగ్రెస్) ఆకర్షణకు లోనుకాకుండా చూసుకోవడమే! అయినా, పదవులు, దాంతో సంప్రాప్తించే పైసల కోసం దేనికైనా దిగజారేవారు బూర్జువా పార్టీల్లో కావల్సినంత మంది కదలాడే రోజుల్లో కదా వున్నాం మనం. 2014లో ఒకసారి టీఆర్ఎస్కు గెలిచిన స్థానాలకంటే వాపొచ్చింది. 2018లో కేసీఆర్ టీడీపీ తరపున గెలిచిన వారందరిని గుటకాయ స్వాహా చేశారు. కాంగ్రెస్ని 19 నుండి ఆరుకు తెచ్చారు. అప్పుడు టీఆర్ఎస్ మిత్రపక్షం ఎంఐఎంకి పీఏసీ చైర్మెన్ పదవి ఇచ్చారు. నాడు టీడీపీ తరపున గెలిచి గులాబీ కండువా కప్పుకున్న ఈ అరెకపూడి గాంధీ ‘మహాత్ముడే’ నేడు గులాబీ వనంలో నుండి హస్తం గూటికి చేరాడు. ఈయనకు ముందూ, వెనుకా గోడదూకేసిన జంప్ జిలానీలున్నారు. కొందరు ‘గోపి’లుగా నిలబడి ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అసలా పార్టీకి భవిష్యత్ ఉంటుందా అన్న సందేహం. దానికి కారణం - రాష్ట్రంలో వరదలొచ్చి - జిల్లాల్లోని - మండలాలు ప్రభావితమైనా మూల విరాట్ ఫామ్హౌస్లో నుండి బయటికి రాకపోవడం. గతంలో చేసిన సహస్ర చండీయాగాలు నిరుపయోగమూ, నిష్ప్రయోజనమూ కాగా తాజాగా మరో యాగానికి సిద్ధమయ్యారు తప్ప, ప్రజల్లోకి మాత్రం రావటం లేదు. ఈ పది నెలల్లో వీరికి ప్రజా సమస్యలు పట్టలేదు. కార్మికులకు కనీస వేతనాలు పెంచలేదని అడగాలంటే పదేళ్ళు నువ్వేం చేశావని కార్మికులు అడగరా? ఆర్టీసీ కార్మికుల్ని అణగదొక్కేస్తున్నారనాలంటే నువ్వేగా ఆ పని చేసిందని టీఆర్ఎస్ అభిమానులు సైతం ఆర్టీసీలో కారాలు, మిరియాలు నూరుతున్నారు. రుణమాఫీ గురించి కాంగ్రెస్పై నానాయాగీ చేసే బీఆర్ఎస్ నేతలు ఆ విషయంలో తన రికార్డు ఒకసారి చూసుకోవడం మంచిది. ఒకేసారి లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి నాలుగో ఏడాది రూ.99,999లు రుణమాఫీ పూర్తిచేసింది. అయితే దీన్లో కాంగ్రెస్ ఉద్ధరించింది కూడా ఏమీ లేదు. వందరోజుల్లో ఆరు గ్యారంటీలు పూర్తి చేస్తామన్నారు. మూడు వందల రోజులైనా ఇంకా ఒక కొలిక్కి వచ్చే పరిస్థితి లేదు. రుణమాఫీపై ముఖ్యమంత్రి చెప్పేదానికి ఇతర మంత్రులు చెప్పేదానికి వ్యత్యాసాలున్నాయని అన్ని పార్టీలు, రైతు సంఘాలు మొత్తుకుంటున్నాయి. అసలిదొక బ్రహ్మపదార్థంలా తయారైంది. కార్మికుల సమస్యలూ, రైతాంగ సమస్యలూ, కౌలు రైతుల, వ్యవసాయ కూలీల సమస్యలూ లేవనెత్తి ఆందోళన చేయగల సత్తా బీఆర్ఎస్కుగాని, బీజేపీకిగాని రాష్ట్రంలో లేదు. తమ పదేళ్ల పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉంటే ఈ పది నెలల్లో భ్రష్టుపట్టి పోయినట్టు హిజ్ మాస్టర్స్ వాయిస్లో పుంఖానుపుంఖాలుగా వార్తలు, వ్యాసాలు వండి వారుస్తున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన కుల దురహంకార హత్యలు రాష్ట్రంలో ఎన్నడూ చూసెరుగం. శ్రుతి, సాగర్ల ఎన్కౌంటర్తో ప్రారంభమై అనేకచోట్ల ఎన్కౌంటర్లు, ఖమ్మంలో మరియమ్మ హత్య, కోదండరామ్ సార్ ఇంటి తలుపులు బద్దలు కొట్టిన పోలీసులు ఆయనకు అరదండాలు వేయడం రాష్ట్రం ఆశ్చర్యపోయి చూసింది. కొన్ని సంఘాల హాల్ మీటింగులను సైతం నిషేధించారు. నేరెళ్ళలో దళితులపై ఇసుకమాఫియా దాడి రాష్ట్రం మరిచిపోలేదు. రోహిత్వేముల ఆత్మహత్య, మధుకర్, ప్రణరు హత్య వంటివి చూసిన తర్వాత కూడా రాష్ట్రం సస్యశ్యామలంగా ఉన్నట్టు బీఆర్ఎస్ నేతలకనిపించడం ఆశ్చర్యకరం. ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలువేసి రోడ్లపై నడిపించిన ఘటన రైతాంగాన్ని కలచివేసింది. రాష్ట్రంలో మత ఘర్షణలు జరగకుండా ఆపటం మంచి విషయమే. కాని ప్రజలపై సాగిన నిర్బంధం, చివరికి ధర్నాచౌక్ రద్దు వంటి వాటిపై కేసీఆర్ అండ్ కో ఏమి సమాధానం చెప్తారు? అంతమాత్రం చేత కాంగ్రెస్ పాలనేదో గొప్పగా ఉందని చెప్పలేం. కాంగ్రెస్ ఇచ్చిన, ఇస్తున్న వాగ్దానాలనేకం ఇంకా అమలుకు నోచుకోకపోవడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాల దశ, దిశ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

## దేశంలో మధ్యంతర ఎన్నికలు.. షా సంచలన ప్రకటన



దేశంలో జమ్మూకశ్మీర్, హర్యానా రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్న క్రమంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ, కాంగ్రెస్ హెూరాహెూరీగా తలపడుతున్న క్రమంలో అమిత్ షా వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ఈనెల 18న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు తొలి విడతగా పోలింగ్ జరగనుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల తరువాత మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. ఈ పరిస్థితుల్లో మరోమారు వన్ నేషన్-వన్ ఎలక్షన్ తెరమీదకు వచ్చింది. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంలోనూ మోడీ జమిలి ఎన్నికలు నిర్వహించాలని అనుకున్నారు. కానీ.. అది సాధ్యపడలేదు. పార్టీల నుంచి వ్యతిరేకత రావడంతో వెనకడుగు వేయాల్సి వచ్చింది. అయితే.. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈ టర్మ్ ఎన్నికలను జమిలీ పద్ధతిలోనే నిర్వహిస్తామని బీజేపీ తన మేనిఫెస్టోలోనూ చెప్పింది. ఎట్టకేలకు ఈ కమిటీ రిపోర్టు ఇవ్వడంతో.. కేంద్రం వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై ముందడుగు వేయబోతోంది. ఈ మేరకు బై ఎలక్షన్లు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తాజాగా అమిత్ షా వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతోంది. ఈ అయిదేళ్ల కాలంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను నిర్వహించబోతోంది. ఉన్నతస్థాయి కమిటీ సిఫారసుల మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఒకేసారి పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలంటూ ఇప్పటికే కేంద్రం ఆదేశాలను జారీ చేసినట్లు ఉన్నతస్థాయి అధికార వర్గాలు తెలిపాయి. దీనిపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా క్లారిటీ ఇచ్చారు. మోడీ ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జమిలీ ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై కేంద్ర ప్రభుత్వంలోని కీలక నేత వ్యాఖ్యలు చేయడంపైయలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. మోడీ హ్యాట్రిక్ విజయం సాధించి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వంద రోజుల్లో తీసుకున్న కీలక నిర్ణయాలు, అమలు చేసిన పథకాలపై వివరించారు. అదే క్రమంలో జమిలీ ఎన్నికలపై విలేకరుల అడిగిన ప్రశ్నకూ ఆయన సమాధానం ఇచ్చారు. జమిలీపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ నివేదిక అందించిందని.. సానుకూలంగా రిపోర్టు వచ్చిందని చెప్పారు. ఈ ప్రభుత్వంలోనే దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కానీ.. ఎప్పుడు ఎన్నికలకు వెళ్తామని మాత్రం ఆయన స్పష్టతనివ్వలేదు.

## చిన్నమ్మ కూడా చేతులెత్తేసినట్టేనా?



ఈ ఏడాది జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ, పార్లమెంటు ఎన్నికల్లోనూ పొత్తు పుణ్యమాని బీజేపీ జాక్ పాట్ కొట్టింది. 8 అసెంబ్లీ స్థానాలను గెలవడంతోపాటు 3 ఎంపీ స్థానాలను కూడా గెలుచుకుంది. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, శ్రీనివాసవర్మ, సీఎం రమేశ్ ఎంపీలుగా విజయం సాధించారు. వీరిలో సీఎం రమేశ్, పురందేశ్వరి కేంద్ర మంత్రి పదవులను ఆశించారు. అయితే విచిత్రంగా వీరిద్దరికి కాకుండా మొదటిసారి ఎంపీగా గెలిచిన శ్రీనివాసవర్మకు కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కింది. మరోవైపు మొదటి నుంచి బీజేపీలో ఉంటూ ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న సోము వీర్రాజు, మాధవ్, విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతలకు అసెంబ్లీ సీట్లూ దక్కలేదు..ఎంపీ సీట్లూ లభించలేదు. దీంతో వీరు పార్టీతో అంటీముట్టనట్టు ఉంటున్నారని చెబుతున్నారు. ఈ ప్రభావం తాజాగా పార్టీ సభ్యత్వ చేరికలపైన పడిందని టాక్ నడుస్తోంది. ఈ ఏడాది కనీసం లక్ష మందిని పార్టీ సభ్యత్వం తీసుకునేలా చూడాలని బీజేపీ అధిష్టానం రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి ఆదేశాలు జారీ చేసిందని సమాచారం. దీంతో సభ్యత్వ రుసుం కింద రూ.200 పెట్టారు. పురందేశ్వరి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే పెద్దగా పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదని అంటున్నారు. దీనికి ముందే టీడీపీ, జనసేన పార్టీలు సభ్యత్వ కార్యక్రమాలను నిర్వహించాయి. వీటికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. టీడీపీ ఉచితంగానే సభ్యత్వాన్ని తీసుకునే అవకాశాల్ని కల్పించింది. మరోవైపు జనసేన రూ.500 రుసుం పెట్టింది. అయినప్పటికీ భారీగానే టీడీపీ, జనసేనల్లో సభ్యత్వాలు పెరిగాయి, కానీ బీజేపీ మాత్రం తమ పార్టీలో సభ్యులను చేర్చుకోవడంపై వెనుకబడిందని అంటున్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ సభ్యత్వ నమోదు ఆశించినంతగా జరగలేదని తెలుస్తోంది. మొదటి నుంచి బీజేపీలో ఉంటూ కోర్ బీజేపీ నేతలుగా ఉన్నవారు పార్టీలో తమకు ప్రాధాన్యం దక్కడం లేదని, అంతా పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి కనుసన్నల్లోనే నడుస్తోందని చిన్నబుచ్చుకున్నట్టు చెబుతున్నారు.మొదటి నుంచి బీజేపీలో ఉన్న నేతలెవరూ పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టి సారించలేదని, తమకు సంబంధం లేని వ్యవహారమని వదిలేశారని అందుకే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అంతగా విజయవంతం కాలేదని అంటున్నారు. ఇక వేరే పార్టీల్లో ఉండి బీజేపీలో చేరిన నేతలు అసలే ఈ కార్యక్రమాన్ని పట్టించుకోలేదని చెబుతున్నారు. పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సైతం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని తర్వాత వదిలేశారని అంటున్నారు. దీంతో బీజేపీ సభ్యత్వాలు ఆశించిన స్థాయిలో నమోదు కాలేదని టాక్ నడుస్తోంది.

## చంద్రబాబు సక్సెస్ ఫుల్ సీఎం కాదా ?





అమరావతి: దేశంలో అందరి కన్నా సీనియర్ పొలిటీషియన్ అని చెప్పుకునే చంద్రబాబు విషయంలో కొన్ని తమాషా అయిన విషయాలు ఉన్నాయి. ఆయన ఎపుడూ కంటిన్యూగా రెండు సార్లు గెలిచిన దాఖలాలు లేవు. ఒక ఎన్నికల్లో గెలిస్తే మరో ఎన్నికల్లో ఓటమి పాలు అవుతూ వచ్చారు. అందుకే బాబు మూడు దశాబ్దాల క్రితం సీఎం అయినా పద్నాలుగేళ్లు మాత్రమే సీఎం గా ఉన్నారు. ఈసారి ఆయన గెలిచారు. అలా ఈ టెర్మ్ పూర్తి అయితే రెండు దశాబ్దాల కాలం పాలించిన సీఎం గా తెలుగు నాట బాబు రికార్డుని క్రియేట్ చేయవచ్చు. ఇదిలా ఉంటే బాబు వరసగా ఎందుకు గెలవలేక పోతున్నారు అన్నది ఒక రాజకీయ చర్చగానే ఉంది. తెలుగు రాష్ట్రాలలోనే చూస్తే వైఎస్సార్ వరుసగా రెండు సార్లు సీఎం గా గెలిచారు. కేసీఆర్ కూడా రెండు సార్లు సీఎం వరసగానే అయ్యారు. ఇక దేశంలో చూస్తే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా వరసబెట్టి గెలుస్తూ వస్తున్నారు. ఆయన మూడు సార్లు సీఎం గా ఉన్నారు. బీహార్ లో చూస్తే నితీష్ కుమార్ వరసగా గెలుస్తూ ముఖ్యమంత్రి పీఠం మీద కంటిన్యూ గా ఉంటున్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా వరసగా మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ సీఎం అనిపించుకున్నారు. యూపీ సీఎం ఆదిత్యనాథ్ యోగి యూపీ సీఎం గా వరసగా రెండు సార్లు గెలిచారు. ఈశాన్య రాష్ట్రాలలో చాలామంది రెండు కంటే ఎక్కువగానే వరసగా గెలిచిన చరిత్ర ఉంది. అదే విధంగా ఈ లిస్ట్ దేశంలో చదువుకుంటూ పోతే చాలా మంది ముఖ్యమంత్రులు వరసగా రెండు మూడు నాలుగు సార్లు గెలిచిన చరిత్ర కళ్ల ముందు కనిపిస్తుంది. అయితే చంద్రబాబు మాత్రం 1995లో డైరెక్ట్ గా సీఎం అయ్యారు. అంటే ఎన్టీఆర్ సాధించి పెట్టిన అధికారాన్ని ఆయన కేవలం ఎనిమిది నెలలలోనే మామ నుంచి అలా అందుకున్నారు అన్న మాట. ఇక చంద్రబాబు తానుగా ఎన్నికల సారధ్యం వహించి గెలిచినది 1999 ఎన్నికల్లో. అది కూడా వాజ్ పేయ్ కార్గిల్ వార్ తో వచ్చిన ఇమేజ్ తో అదే సమయంలో పొత్తులతోనే అని అంటారు ప్రత్యర్థులు. అలా బాబు తన ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాక 2004లో వచ్చిన ఎన్నికల్లో రెండోసారి గెలవలేక ఓటమిని చవి చూశారు. అంతే కాదు ఆయన 2009లోనూ మరోసారి ఓడారు. అంటే గెలుపు ఆటను వరసగా కంటిన్యూ చేయలేని బాబు ఓటమిని మాత్రం రెండు సార్లు కంటిన్యూ చేశారు అని అంటారు. ఇక 2014లో ఉమ్మడి ఏపీ రెండుగా విడిపోయాక మాత్రం చంద్రబాబు ఏపీకి తొలి సీఎం అయ్యారు. అయితే ఇది కూడా అప్పట్లో వచ్చిన నరేంద్ర మోడీ క్రేజ్, పవన్ కళ్యాణ్ సినీ చరిష్మా కలసి బాబుని గెలుపు తీరాలకు చేర్చాయని కూడా విశ్లేషణలు ఉన్నాయి. ఇక చంద్రబాబు తానుగా 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఓటమిని మూటగట్టుకున్నారు. ఆ ఎన్నికల్లో టీడీపీకి కేవలం 23 సీట్లు మాత్రమే వచ్చాయని గుర్తు చేస్తున్నారు. ఇక 2024 ఎన్నికల్లో మరోసారి చంద్రబాబు నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ లతో పొత్తు పెట్టుకుని కూటమి కట్టి మరీ అధికారంలోకి వచ్చారు. దీంతో ఒక ఎన్నికల్లో గెలిచి మరో ఎన్నికలో ఓడిపోతూ వస్తున్న చంద్రబాబు ఎక్కడ సక్సెస్ ఫుల్ పొలిటీషియన్ అవుతారు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరో వైపు చూస్తే ఈసారి అయినా చంద్రబాబు తాను ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేస్తేనే 2029 ఎన్నికల్లో వరస విజయం లభిస్తుంది అని అంటున్నారు. ఆ విధంగా బాబు రెండోసారి వరసగా గెలవలేరు అన్న అపప్రధ పోతుంది అని అంటున్నారు. అలా కాదు అనుకుంటే బాబు మార్క్ పొలిటికల్ ట్రాక్ రికార్డు రిపీట్ అయినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. గతంతో పోలిస్తే ఇపుడు ఇంకా ఎక్కువగా సోషల్ మీడియా వాడకం పెరిగింది. దాంతో మాటలు చెప్పి జనాలను ఆకట్టుకోవడం అంత ఈజీ కాదు అని అంటున్నారు. ఇక ఏపీ ప్రజలవారు తమిళనాడు లెక్కన ఆలోచిస్తారు అని అంటున్నారు. ఏ పార్టీకి వరసగా రెండు తీరుని చూస్తే సార్లు ఇవ్వరు అని అంటున్నారు. అది 2014లోనే మొదలైంది అని అంటున్నారు. ఒక చాన్స్ ఇచ్చి మళ్లీ అయిదేళ్ళు పక్కన కూర్చోబెడతారు అని కూడా అంటున్నారు. ఇలా ఫుల్ మెచ్యూరిటీతో ఆంధ్రా జనాలు తీర్పును ఇస్తున్న నేపథ్యంలో చంద్రబాబు అయిదు కాదు పదేళ్ళు అధికారంలో ఉండాలీ అంటే తన రాజకీయ పంథాను పూర్తిగా మార్చుకోవాల్సిందే అని అంటున్నారు.

# ప్రాణాలు తీస్తున్న కాలుష్యం

- లంగ్ క్యాన్సర్కు అదీ కారణమే ధూమపానం అలవాటు లేని వారికీ సోకుతోంది

- పట్టణాలలో పరిస్థితి మరింత దారుణం

- యువతనూ వదలని భూతం




ధూమపాన ప్రియులకు లంగ్ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉంటుందని పలు అధ్యయనాలు ఇప్పటికే హెచ్చరించాయి.

పొగ తాగడం ఆరోగ్యానికి హానికరమని, అది మరణానికి దారితీస్తుందని చెబుతున్నాయి. అయితే దేశంలో లంగ్ క్యాన్సర్తో బాధపడుతున్న వారిలో సుమారు యాభై శాతం మందికి పొగ తాగే అలవాటే లేదట. ప్రస్తుత కాలంలో కాలుష్యం కారణంగానే ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని నిపుణులు తేల్చేశారు.

న్యూఢిల్లీ: మన బంధువులో, స్నేహితులో సిగరెట్ వెలిగించగానే మనకు ఠక్కున గుర్తొచ్చేది లంగ్ క్యాన్సర్. 'సరదా సరదా సిగరెట్టు. ఇది దొరలు తాగు బల్ సిగరెట్టు' అంటూ వారు గుప్పుగుప్పుమని పొగ వదులుతూ పాడుతుంటే మనకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయి. ప్రాణాంతకమైన సిగరెట్లు తాగవద్దని, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని వారిని వేడుకుంటాము. సిగరెట్ ప్యాకెట్ పైన కూడా 'స్మోకింగ్ కిల్స్' అనే చిహ్నం కనిపిస్తుంది. ప్రజల చేత ధూమపానం అలవాటును మాన్పించడానికి ఇదో ప్రయత్నంగా చెప్పవచ్చు. అయితే పొగాకు వినియోగించనంత మాత్రాన ఊపిరితిత్తుల క్యాన్సర్ సోకదా? అని ప్రశ్నిస్తే అదేం లేదన్న సమాధానం వస్తుంది. దేశంలో లంగ్ క్యాన్సర్తో బాధపడుతున్న 40-50 శాతం మంది రోగులకు ధూమపానం అలవాటే లేదని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇవీ కారణాలు

పొగాకు వినియోగంతో పాటు లంగ్ క్యాన్సర్కు కాలుష్యం కూడా కారణమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. ధూమపానం అలవాటు లేని వారికి లంగ్ క్యాన్సర్ సోకడానికి వాయు కాలుష్యం ప్రధాన కారణమని చెబుతోంది. లాన్ సెట్లో ఇటీవల ప్రచురితమైన ఓ నివేదిక ప్రకారం పట్టణ ప్రాంతాలలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోంది. పని ప్రదేశంలో%ొ% ముఖ్యంగా తలుపులు బిగించిన గదిలో పని చేసే వారిలో ఆస్బెస్టాస్, క్రోమియం, ఆర్సెనిక్, బొగ్గు ఉత్పత్తులు ఊపిరి తిత్తుల క్యాన్సర్కు కారణమవుతున్నాయని ఆ అధ్యయనం తెలిపింది. జన్యుపరమైన లక్షణాలు, హార్మోన్ల పరిస్థితి కూడా ధూమపానం అలవాటు లేని వారిలో లంగ్ క్యాన్సర్కు కారణమవుతున్నాయని ముంబయిలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ వనితా నోరోన్హా, డాక్టర్ కుమార్ ప్రభాష్ తెలిపారు.

తెలియకుండానే చంపేస్తుంది

అధ్యయన రచయితలలో ఒకరైన డాక్టర్ తరిణి పి సాహూ మాట్లాడుతూ ధూమపానం చేయని వారిలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, కాలుష్యం కారణంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులు సోకుతాయని, ఈ వ్యాధులు ఉన్న వారికి లంగ్ క్యాన్సర్ సోకే అవకాశాలు అధికంగా ఉంటాయని చెప్పారు. తాము వంద మంది లంగ్ క్యాన్సర్ రోగులపై పరిశోధనలు జరిపా మని, వారిలో 30 శాతం మంది ధూమపానం చేయని వారేనని భువనేశ్వర్ లోని ఎయిమ్స్లో అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ సౌరవ్ మిత్రా తెలిపారు. 'కాలుష్యం అనేది మనకు తెలియకుండానే చంపేస్తుంది. సిగరెట్లు, చుట్టలు, ఇతర పొగాకు ఉత్పత్తుల కారణంగా జరిగే అనర్థాలకు సంబంధించి మన వద్ద సమాచారం ఉంది. కానీ ప్రజలు రోజూ పీల్చే కాలుష్య వాయువు ల గురించి విస్తృత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. ఆ కాలుష్య వాయువులు నేరుగా లంగ్ క్యాన్సర్కు కారణమవుతాయా, అయితే ఎంత మేరకు అనే విషయాలను తెలుసుకోవాల్సి ఉంది' అని వివరించారు.

50-70 సంవత్సరాల వయసున్న వారిలో%ొ

%1999లో దేశంలో లంగ్ క్యాన్సర్ రేటు ప్రతి లక్ష జనాభాకు 6.62 ఉంటే 2019 నాటికి అది 7.7కు పెరిగింది. మెట్రోపాలిటన్ నగరాలలో వచ్చే సంవత్సరం నాటికి కేసుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని లాన్సెట్లో ప్రచురితమైన అధ్యయనం తెలిపింది. రాబోయే పది సంవత్సరా లలో పశ్చిమ దేశాలతో పోలిస్తే భారత్లో లంగ్ క్యాన్సర్ అనేక రెట్లు పెరుగుతుందని హెచ్చరించింది. లంగ్ క్యాన్సర్ను 50-70 సంవత్సరాల వయసున్న వారిలో ఎక్కువగా గుర్తిస్తున్నారు. మన దేశంలోని లంగ్ క్యాన్సర్ రోగులలో మూడింట రెండు వంతుల మంది పురుషులే. పురుషులలో 42.4 శాతం, మహిళలలో 14.2 శాతం మంది పొగాకును వినియోగిస్తున్నారు. పని ప్రదేశంలో గదుల లోపల పనిచేసే ప్రతి పది మంది పెద్దలలో ముగ్గురు పొగ పీల్చడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు.

పెరుగుతున్న కేసులు.. మరణాలు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్-నేషనల్ క్యాన్సర్ ప్రోగ్రామ్ (ఐసీఎంఆర్- ఎన్సీఆర్పీ) ప్రకారం 2020లో మన దేశంలో 13.92 లక్షల క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. 2021లో 14.26 లక్షలు, 2022లో 14.97 లక్షల కేసులు వచ్చాయి. క్యాన్సర్ బారిన పడి 2020లో 7.7 లక్షలు, 2021లో 7.89 లక్షలు, 2022లో 8.08 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

యువతలో సైతం%ొ

%సాధారణంగా వృద్ధులకు లంగ్ క్యాన్సర్ ఎక్కువగా సోకుతుంది. అరవై ఐదు సంవత్సరాల వయసు దాటిన వారిలో ఈ వ్యాధి బయటపడుతుంటుంది. అయితే 30, 40 సంవత్సరాల వయసున్న వారిలోనూ లంగ్ క్యాన్సర్ కేసులు పెరుగడం ఆందోళన కలిగిస్తోంది. లంగ్ క్యాన్సర్కు ధూమపానం ప్రధాన కారణం అయినప్పటికీ ప్రస్తుత కాలంలో కాలుష్యం కూడా దోహదపడు తోందని కటక్లోని ఆచార్య హరీష్ పీజీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ రౌత్రారు తెలిపారు. ముందుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చునని, లేకుంటే అంతిమ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు.

# సౌర విప్లవంలో సువర్ణ అధ్యాయం సృష్టిద్దాం

- అయోధ్య సహా 16 సౌర విద్యుత్ నగరాలు

- అంతర్జాతీయ పునర్వినియోగ ఇంధన సమావేశంలో ప్రధాని మోడీ




గాంధీనగర్: 21వ శతాబ్దపు చరిత్రను లిఖించే సమయంలో సోలార్ రంగంలో భారత్ సాధించబోయే విప్లవం స్వర్ణ అధ్యాయమవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. గాంధీనగర్లో గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అండ్ ఎక్స్పో (ఆర్ఇ-ఇన్వెస్ట్ 2024) 4వ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్ను ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు 140కోట్ల మంది భారతీయులు ప్రతిన బూనారన్నారు. దేశం సత్వర పురోగతిని సాధించేందుకై మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి వంద రోజుల్లో ప్రతి రంగాన్ని ఉపయోగించుకునేందుకు ప్రయత్నించామని చెప్పారు. రాబోయే వెయ్యి సంవత్సరాల్లో అభివృద్ధికి అవసరమైన పునాదిని వేసేందుకు భారత్ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అగ్ర స్థాయికి చేరడమొక్కటే లక్ష్యం కాదని, ఆ స్థాయిని నిలుపుకోవడం అన్నింటికంటే కీలకమని మోడీ వ్యాఖ్యానించారు. ఈ వంద రోజుల్లో మా ప్రాధాన్యతలేమిటి, పనిచేసే వేగం, స్థాయి ఏమిటో మీరు చూడగలరని అన్నారు. 2047కల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలవాలంటే కావాల్సిన ఇంధన అవసరాలు ఏమిటో తెలుసునని, అయితే స్వంతంగా చమురు, గ్యాస్ వనరులు లేనందున, ఇంధనపరంగా స్వతంత్రులం కానందున సౌర, పవన, అణు, జల విద్యుత్లను బలోపేతం చేసుకుని మన భవిష్యత్తు నిర్మించుకోవాలని నిర్ణయించినట్లు మోడీ చెప్పారు. హరిత భవితవ్యం, నెట్ జీరో అనే పదాలు మనకు సంబంధించినంతవరకు కేవలం ఫ్యాన్సీ పదాలు కావని, వాటిని సాధించేందుకు మనం కట్టుబడి వున్నామని చెప్పారు. సౌర విద్యుత్ నగరాలుగా అయోధ్యతో పాటూ మరో 16 నగరాలను అభివృద్ధిపరచాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. హరిత ఇంధన రంగంలో చాలా కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. పేదలకు ఏడు లక్షల ఇండ్లు కట్టాలని నిర్ణయం తీసుకున్నామని, రెండో పదవీ కాలం ముగిసే సరికి నాలుగు కోట్ల ఇళు పూర్తయ్యాయని చెప్పారు. 500గిగావాట్ల పునర్వినియోగ ఇంధన లక్ష్యాన్ని సాధించేందుకు అనేక స్థాయిల్లో భారత్ కృషి చేస్తోందన్నారు. పీఎం సూర్య ముఫ్త్ బిజిలీ యోజన అనేది విశిష్టమైన పై కప్పు సౌర పథకమని చెప్పారు. ఇది పెట్టుకునేవారికి ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. ప్రతి ఇంటి పైకప్పు మీద పౌర ఫలకాల ఏర్పాటుకు సాయపడుతుందన్నారు.

# టీడీపీ కూటమిలో మధ్యంతర గుబులు !?



ఏపీలో అయిదేళ్ళ తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఆ పార్టీతో జత కట్టి పవర్ షేర్ చేసుకున్న జనసేనలకు ఇపుడు బీజేపీ పేల్చిన మధ్యంతర బాంబు షాక్ ఇచ్చేదే అని అంటున్నారు. ఏపీలో అయిదేళ్ల పాటు నిండుగా అధికారంలో ఉంటామని తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం నెమ్మదిగా తన యాక్షన్ ప్లాన్ ని అమలు చేస్తోంది. టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూడా వాయిదా వేసుకుంటోంది. ఇంకా అయిదేళ్ల టైం ఉంటుంది అని ధీమా చేస్తోంది. అయితే కేంద్రంలో బీజేపీ పెద్దలు మాత్రం వడివడిగా మధ్యంతరం వైపుగా అడుగులు వేస్తున్నారు. కేంద్రంలోనూ బీజేపీలోనూ బలమైన నాయకుడిగా ఉన్న హెూం మంత్రి అమిత్ షా మధ్యంతర ఎన్నికల మీద సంచలన ప్రకటన చేశాక అది ఖచ్చితంగా జరిగి తీరుతుంది అని అంటున్నారు. ఇక్కడ బీజేపీ పాయింట్ ఆఫ్ వ్యూలో ఆలోచిస్తే జమిలి ఎన్నికలతో మధ్యంతరం తీసుకుని రావాలని బీజేపీ చూస్తోంది అంటున్నారు. నిజానికి బీజేపీకి జమిలి ఎన్నికలు అన్న కల ఈనాటిది కాదు, ఇప్పటికి పదేళ్ళ క్రితం నాటిది. అలా 2019లోనూ జమిలి అన్న మాట వినిపించింది. ఆ తరువాత 2024లో మరోసారి అదే మాట అన్నారు. కానీ అది అమలుకు నోచుకోలేదు. ఇపుడు మాత్రం కచ్చితంగా జరిపేట్లుగానే ఉంది. బీజేపీకి మూడవసారి అధికారం దక్కింది. ఆ పార్టీ అజెండాలో ఉన్న ఒక్కో అంశం నెమ్మదిగా అమలు చేసుకుంటూ వస్తున్న బీజేపీ ఒకే దేశం ఒకే ఎన్నికలు అన్న దాన్ని కూడా కన్ ఫర్మ్ గా చేసి తీరుతుంది అని అంటున్నారు. దానికి కారణాలు అనేకం అని చెబుతున్నారు. లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీలకు ఎన్నికలు ఒకేసారి జరిగితే మోడీ ప్రభావం ఆయా రాష్ట్రాల మీద పడి బీజేపీకి లబ్ది కలుగుతుంది. లేకపోతే అసెంబ్లీలలో ప్రాంతీయ పార్టీలకు ఇతర పార్టీలకు జనాలు మొగ్గు చూపుతారు అని అంటున్నారు. దానికి ఉదాహరణ కర్నాటక తెలంగాణలో జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల మధ్య తేడాను చూడొచ్చు. అసెంబ్లీలో ఓడిన బీజేపీ పార్లమెంట్ లో మాత్రం ఎక్కువగా ఎంపీ సీట్లు గెలుచుకుంది. దాంతో పాటు ప్రాంతీయ పార్టీలను దెబ్బ తీసే వ్యూహం కూడా ఉంది అని అంటున్నారు. ఇంకో విషయం ఏంటి అంటే ఈసారి బీజేపీ పూర్తి మద్దతుతో కేంద్రంలో అధికారంలోకి రాలేదు. జేడీయూ టీడీపీల మద్దతుతో అయిదేళ్ళు నెట్టుకుని రావడం అంటే కష్ట సాధ్యమే అని అంటున్నారు. పైగా ఆ పార్టీల ఒత్తిళ్లకు తలొగ్గి పాలించడం కూడా బీజేపీకి అంతగా నచ్చదు అని అంటున్నారు. అందుకే ఇండియా కూటమి కూడా కేంద్రంలో బీజేపీ అయిదేళ్ళూ పాలించదు అని చెబుతూ వస్తోంది. అయితే మిత్రులు హ్యాండ్ ఇచ్చి ప్రభుత్వం పడిపోవడం కంటే తామే మధ్యంతర ఎన్నికలకు వెళ్ళడం ద్వారా మరోసారి ప్రజల తీర్పుని కోరి పూర్తి మద్దతుతో అధికారంలోకి రావాలన్నదే బీజేపీ మాస్టర్ ప్లాన్ అని అంటున్నారు. దాంతో బీజేపీకి కేంద్రంలో ఉన్న రాజకీయ అనివార్యతల రిత్యా మధ్యంతరానికి వెళ్ళడం ఖాయమని అంటున్నారు. దాంతో బీజేపీ కనుక మధ్యంతర ఎన్నికలకు వెళ్తే ఎపుడు ఆ ముహూర్తం అన్న చర్చ వస్తోంది. దేశంలో అసెంబ్లీ ఎన్నికలు అన్నీ కూడా 2026 దాకా వరసబెట్టి జరుగుతాయి. ఈ ఏడాది చివరిలో కొన్ని 2025లో బీహార్ వంటి చోట్ల 2026లో ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి చోట్ల అసెంబ్లీలకు ఎన్నికలు ఉన్నాయి. దాంతో యూపీ అసెంబ్లీ ఎన్నికలతోనే మధ్యంతరనికి కేంద్రం ముహూర్తంగా పెట్టుకుంటుంది అని అంటున్నారు. ఎందుకంటే యూపీలోనే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. అంటే 2026లో కేంద్రం ఎన్నికలకు వెళ్ళే చాన్స్ ఉందని ఒక ప్రచారం అయితే సాగుతోంది. అలా కనుక బీజేపీ ఎన్నికలకు వెళ్ళకపోతే ప్రభుత్వాన్ని మిత్రుల ఒత్తిడి నుంచి కాపాడుకోవడం కష్టం అవుతుంది అన్న చర్చ ఉంది. సో బీజేపీ మనసులో మాట అన్నది బయటకు వచ్చింది. మరి ఏపీ సంగతి ఏంటి అన్నదే ఇక్కడ మ్యాటర్. ఏపీలో రెండేళ్లలో మళ్లీ ఎన్నికలు అంటే అప్పటికి కూటమి ప్రభుత్వం సర్దుకుంటుందా అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు. హామీలు అన్నీ అమలు చేస్తే ఏమో కానీ అటు సంక్షేమం లేక ఇటు అభివృద్ధిని చూపించకపోతే మాత్రం ఏపీలో కూటమికి ఇబ్బందులు వస్తాయా అన్న చర్చ సాగుతోంది.

# బెర్రీ కోకలో పిసీ వీపందం చూడు



ఇక్కడ గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఫోజ్ చూశాక ఫ్యాన్స్ ఇలా కామెంట్ చేస్తున్నారు. ప్రియాంక చోప్రా బెర్రీ రెడ్ చీరలో షో స్టాపర్ గా నిలిచింది. అయితే ఈ గెటప్ తో ఎక్కడ మెరిసింది? అని ప్రశ్నిస్తే.. తన సోదరుడు సిద్ధార్థ్ పెళ్లికి అటెండయిన పీసీ ఇలా వేడుక ఆద్యంతం సెంటరాఫ్ ఎట్రాక్షన్ గా నిలిచారు. ఈ వేడుకకు భారీగా సినీసెలబ్రిటీలు అటెండయ్యారు. దేశీ గర్ల్ ప్రియాంక చోప్రా జోనాస్ కి ఈ కస్టమ్ మేడ్ డిజైనర్ డ్రెస్ ని ఎవరు రూపొందించారు? అంటే ది గ్రేట్ మనీష్ మల్హోత్రా అని కూడా చెబుతున్నారు. ఆమె స్టైలిస్ట్ అమీ పటేల్ ఇన్‌స్టాలో - పీసీలీషియస్ బెర్రీలిషియస్ - అని రాసింది. నీష్ డిజైనర్ లుక్ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. బోల్డ్ అండ్ బెర్రీలీషియస్ కస్టమ్ మేడ్ చీర అదే రంగులో 3%ణ% ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌తో పీసీ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ఈ చీర కూడా 3%ణ% ఎంబ్రాయిడరీ టోన్‌ను కలిగి ఉంది. ప్రియాంక తన సోదరుడు సిద్ధార్థ్ చోప్రా వివాహ వేడుకల కోసం ఈ చీరను ప్రత్యేకంగా డిజైన్ చేయించారని సమాచారం. ఆ ఒక్క లుక్కుతో పెళ్లిలో అహూతులను పీసీ కిల్ చేసింది. బెర్రీ చీరలో రియల్ స్టన్నర్ గా మెరిసిపోయింది. ప్రియాంక ధరించిన ఆభరణాలు అంతే ఖరీదైనవి. ఆకర్షణీయమైనవి.. చోకర్ -ముత్యాలు, కెంపులు -వజ్రాలతో అలంకరించిన లేయర్డ్ నెక్లెస్, డైమండ్ బ్రాస్‌లెట్‌తో కూడిన బల్గారి ఆభరణాలతో తన రూపాన్ని మరింత మెరుగుపరిచింది. రీగల్ సెట్ లో ప్రియాంక దేశీ గ్లామ్ లుక్ హీట్ పెంచింది. 2024లో మరో అద్భుతమైన మూవ్ మెంట్ ఇది అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. సెలబ్రిటీ స్టైలిస్ట్ అమీ పటేల్‌కు ప్రియాంక వైబ్‌ని ఎలా సెలబ్రేట్ చేయాలో సూపర్బ్ గా తెలుసు! అని కూడా కితాబిచ్చేస్తున్నారు. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఫ్లోరియన్ హురెల్ రూపొందించిన రెట్రో హై మెస్సీ బన్ హెయిర్ స్టైల్ ప్రియాంక లుక్ కి మరో అదనపు ఆకర్షణ. సిగ్నేచర్ బోల్డ్ లిప్ కలర్‌తో స్టైలిష్ లుక్‌ని వందశాతం ఫుల్ ఫిల్ చేసింది పీసీ. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోలలో తన ప్రియమైన స్నేహితురాలు తమన్నా దత్ కూడా పాస్టెల్ చీరను ధరించి కనిపించింది. %-%బెర్రీస్ అండ్ క్రీమ్%-% అనే క్యాప్షన్ ని ఈ చీరకు ఇచ్చింది. చాలా సంవత్సరాలుగా ప్రియాంక మనీష్ డిజైన్‌లను ఉపయోగిస్తోంది. అతడు రూపొందించే అద్భుతమైన డిజైనర్ దుస్తుల్లో చీరకు స్థిరమైన స్థానం ఉంది. దోస్తానా చిత్రంలోని -దేశీ గర్ల్ - పాటలో పీసీ ధరించిన ఖరీదైన చీరను మనీష్ రూ పొందించాడు. నీలం ఉపాధ్యాయతో నిశ్చితార్థం చేసుకున్న ప్రియాంక సోదరుడు ఏప్రిల్ 2024లో రోకా వేడుకను జరుపుకున్నారు. ఈ వేడుకకు ప్రియాంక, నిక్ జోనాస్ , వారి కుమార్తె మాల్తీ మేరీ చోప్రా జోనాస్ హాజరయ్యారు.





# చూపు తిప్పనివ్వని 'రంగబలి' హీరోయిన్

మోడలింగ్ చేస్తూ 2019 లో ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ లో నాల్గవ స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ యుక్తి తరేజా. మోడల్ గా చాలా కాలంగా పలు కమర్షియల్స్ లో నటిస్తూ ఉన్న ఈ అమ్మడికి తెలుగు లో నాగ శౌర్య హీరోగా నటించిన రంగబలి సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా నిరాశ పరచడంతో యుక్తి తరేజా కి పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ఆమె సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ మళ్లీ ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తోంది. హర్యానా సమీపంలోని కైతల్ ప్రాంతంలో 2000 సంవత్సరంలో పర్వీన్ తరేజా, రీటా తరేజాలకు జన్మించిన యుక్తి తరేజా మోడల్ గా దక్కించుకున్న గుర్తింపు కారణంగా ఇమ్రాన్ హష్మి చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బం లో కనిపించింది. ఆ పాటలో స్క్రీన్ స్పేస్ తక్కువ ఉండటం వల్ల ఈమె కెరీర్ కి ఆ పాట కూడా పెద్దగా హెల్ప్ అయ్యింది లేదు. అయితే ఆ పాట వల్ల పలు ఆఫర్లు ఈ అమ్మడికి వచ్చాయి. మోడల్ గా మరింగా బిజీ అయ్యిందని ఆమె సన్నిహితులు అంటూ ఉంటారు. తాజాగా సోషల్ మీడియాలో అందమైన ఫోటోను షేర్ చేసింది. వైట్ టాప్ తో బ్లూ డెనిమ్ జీన్స్ షార్ట్ తో కన్నుల విందు చేసే విధంగా యుక్తి తరేజా కవ్విస్తూ ఉంది. ఈ స్థాయి అందం కు టాలీవుడ్ లో తగిన గుర్తింపు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు మాత్రం చూపు తిప్పుకోనివ్వని ఈ అమ్మడి అందంకు ఇప్పుడు కాకున్నా ముందు ముందు అయినా తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను వ్యక్తం చేస్తూ ఫోటోలను లైక్ చేస్తూ తెగ కామెంట్స్ చేస్తూ షేర్ చేస్తున్నారు. గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాకు పవన్ బసంశెట్టి దర్శకత్వం వహించాడు. సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై నిర్మించాడు. విభిన్నమైన టైటిల్ తో వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి తిరస్కరణ ఎదురైంది. ఈ సినిమా లో నాగ శౌర్య, యుక్తి తరేజాలతో పాటు సత్య, షైన్ టామ్ చాకో, శరత్ కుమార్ మురళి శర్మ ఇంకా ప్రముఖ నటీనటులు నటించారు. కథ విషయంలో నిరాశ పరచినా కూడా కొన్ని పాత్రలు బాగున్నాయనే రివ్యూలు వచ్చాయి.







# లంగావోణిలో జగతి.. నడుముతోనే స్టన్ అయ్యేలా..

తెలుగు టెలివిజన్ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నటీమ ణులలో జ్యోతి రాయ్ ఒకరు. 'జగతి' పాత్రతో ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకుంది. ఇటీవల, జ్యోతి తన గ్లామర్ ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో మరింత క్రేజ్ తెచ్చుకుంది. జ్యోతి తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, దర్శకుడు సుకు పూర్వాజ్‌తో వివాహం చేసుకుంది. తన పేరును జ్యోతి పూర్వాజ్‌గా మార్చుకున్న ఆమె, కొత్త పేరుతోనే కాదు, కొత్త లుక్‌తో కూడా ఆకట్టుకుంటోంది. కొన్ని రోజుల క్రితం మినీ డ్రెస్సులో ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఆమె అందానికి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఇక లేటెస్ట్ గా అమ్మడు నల్లని రంగు లంగా వోణిలో అందంగా దర్శనమిచ్చింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ డ్రెస్సులో కనిపించిన జ్యోతి ఈ లుక్ లో ఇంకా అందంగా ఉందంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇంటర్నెట్‌లో జ్యోతి ఫోటోలను చూసిన అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్ గురించి ప్రశంసలు కురిపిస్తున్నారు. మరింత అందంగా కనిపిస్తున్న ఆమె టాటూలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫ్యాన్స్ ఆమె లుక్‌పై పాజిటివ్ రియాక్షన్లు ఇస్తున్నారు. అభిమానులను ఆకట్టుకుంటూ జ్యోతి తన కెరీర్‌లో కూడా బిజీగా ఉంది. టెలివిజన్‌లో 'గుప్పెడంత మనసు' సీరియల్ ద్వారా పాపులారిటీ పొందిన ఆమె, వెబ్ సిరీస్‌లు, సినిమాల్లోనూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రస్తుతం జ్యోతి తన భర్త సుకు పూర్వాజ్‌తో కలిసి ప్రముఖ చిత్ర దర్శకుడు రూపొందిస్తున్న 'ఏ మాస్టర్ పీస్' చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది.పాటు, తన ఈ చిత్రం విజయవంతమైతే, జ్యోతి కెరీర్‌లో కీలక మలుపు తిరగవచ్చు. గ్లామర్‌తో నటనతో కూడా ప్రేక్షకులను మెప్పించడానికి జ్యోతి కృషి చేస్తోంది. తెలుగులో హీరోయిన్‌గా స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ నటీమణి, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.



# సామ్ ఏంటి ఇలా మారిపోయింది? ఏం జరుగుతోంది?

స్టార్ హీరోయిన్ సమంత.. ఈ మధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారిన పడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమెను మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడో పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్ పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంటోంది. హెల్త్ కు సంబంధించిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి.. పికిల్ బాల్ లీగ్ లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీ షర్ట్ లో కాస్త ఫిట్ గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటిజన్లు కామెంట్స్ పెట్టారు. ఇటీవల ముంబైలో జరిగిన అనామికా ఖన్నా %శ ఎడవీ% కలెక్షన్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ కలర్ డ్రెస్ లో సమంత తళుక్కుమంది. ఫాబ్రిక్ పెయింట్ డిజైన్ డ్రెస్ అదిరిపోయినా.. సామ్ పిక్స్ చూసి మాత్రం షాకయ్యామని ఫ్యాన్స్ చెబుతున్నారు. పూర్తిగా ఆమె మారిపోయినట్లు కనిపిస్తోందని అంటున్నారు. అదేంటి ఎందుకు అలా అయిపోయిందని కామెంట్స్ పెడుతున్నారు. ఒక్కసారిగా బాగా వెయిట్ తగ్గడం చూస్తుంటే షాకింగ్ గా ఉందని అంటున్నారు. సామ్ ఫేస్ లో అప్పటి గ్లో కనిపించడం లేదని చెబుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. పర్సనల్ రీజన్ వల్ల సన్నబడిందా, లేక మయోసైటిస్ చికిత్సలో భాగంగా స్లిమ్ అయిందా అని అనుమానపడుతున్నారు. మరికొందరు సన్నబడినా.. హెల్దీగా ఉంటే చాలని చెబుతున్నారు. ఏదేమైనా సామ్ కొత్త లుక్ చూసి మాత్రం ఒక్కసారిగా అంతా షాకైనట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సమంత కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక సామ్ కెరీర్ విషయానికి వస్తే.. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన సిటాడెల్ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో నవంబర్ 7వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన ప్రమోషన్స్ త్వరలో స్టార్ట్ కానున్నాయి. తన బర్త్ డే రోజు అనౌన్స్ చేసిన మా ఇంటి బంగారం మూవీలో లీడ్ రోల్ లో నటిస్తూనే ప్రొడ్యూస్ చేయనుంది సమంత. మరి ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు ఆమె ఎప్పుడు వస్తుందో వేచి చూడాలి.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296